RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 52, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 25 - మే - 2026 , వెల రూ.5/-






# గోదావరి పుష్కరాలకు రూ.వేయి కోట్లు

## వేగంగా పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ



**క్యూర్ పరిధిలో పేదలకు లక్ష గృహాలు**

➤ 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..

**పాలమూరుకు రూ.587 కోట్లు**

హైదరాబాద్: తెలంగాణలో పేదల ఇళ్ల నిర్మాణానికి పెద్దపీట వేయాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది. పూరిగుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలని మిగతా 2 లో

## తమిళనాడులో ఈ నెల నుంచే 200 యూనిట్ల ఉచిత విద్యుత్..

### కోటి కుటుంబాలకు సున్నా బిల్లు!

తమిళనాడులో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు రంగం సిద్ధం

వచ్చే బిల్లింగ్ సైకిల్ నుంచే ఈ పథకాన్ని వర్తింపజేయనున్న ప్రభుత్వం



తమిళనాడు: తమిళనాడులో గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ పథకాన్ని మిగతా 2 లో




### ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసులు తక్షణమే ఎత్తివేయండి

ఏపీ ప్రభుత్వానికి హరీశ్ రావు విజ్ఞప్తి

జగన్ తో స్నేహంగా ఉండాలని పవన్ కు అమిత్ షా చెప్పారన్న ప్రొఫెసర్ నాగేశ్వర్

ఈ విషయాన్ని పవన్ జనసేన నేతలతో చెప్పారని వెల్లడి

ప్రొఫెసర్ నాగేశ్వర్ వైసీపీ తొత్తు అంటూ జనసైనికుల మండిపాటు

పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు నమోదు

## ఆ కులాల పేర్ల మార్పునకు ఆమోదం



- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం
- బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీ
- రాష్ట్ర బీసీ కమిషన్ సిఫారసు మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం
- బీసీ కులాల్లో గ్రూప్--ఏ లోని వరుస సంఖ్య 4లో ఉన్న బుడబుక్కల కులాన్ని శివ క్షత్రియగా మార్పు
- వరుస సంఖ్య 7లోని దొమ్మర అనే పదాన్ని తొలగించి గడ వంశీయగా మార్పు

హైదరాబాద్: వెనుకబడిన తరగతుల్లోని కొన్ని కులాల పేర్లు ఇబ్బందికరంగా ఉన్న అంశాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ కులాల పేర్ల మిగతా 2 లో




## ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున దాడులు

ఇళ్లకు, పాఠశాలలకు నష్టం

వాటిల్లినట్లు సమాచారం

ఒరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణి శబ్ద వేగం కన్నా 10 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది

కీవ్ బయట చెర్కాసీ, ఖార్కివ్, క్రోపీవ్నిట్‌స్కీ, ఒడెసా, పోల్టావా, సుమీ, జైటోమిర్ ప్రాంతాలపైనా దాడులు


కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా పెద్ద ఎత్తున దాడులు చేసింది. కొన్ని వందల డ్రోన్లు, డజన్లకొద్దీ క్షిపణులను ప్రయోగించింది. కీవ్ నగరంతో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో నలుగురు మృతిచెందగా, మరో 50 మందికిపైగా మిగతా 2 లో




హైదరాబాద్/అమరావతి: రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వడగాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణంకంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా... దీనికితోడు వడగాలులతో ప్రజలు అక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈనెల 26 వరకు కుమ్రంభీం ఆసిఫాబాద్ మంచి ర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబా బాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో తీవ్ర వడగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ చెరిపింది. మిగతా 2 లో

## ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించవద్దు

హైదరాబాద్: రాష్ట్రంలో 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. 51 లక్షల టన్నుల ధాన్యం కొని రైతులకు చెల్లింపులు చేశామని చెప్పారు. ఈ ఒక్క ఏడాదిలోనే వరి రైతులకు రూ.45వేల కోట్లు చెల్లించామన్నారు.



హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. "తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారులు వ్యవహరించవద్దు. వర్షాలతో ధాన్యం తడిచినా కొనాల్సిందే. ఫీల్డ్‌లో 21 కోట్ల గన్నీ బ్యాగులు ఉన్నాయి.. వాటికి కొరత లేదు" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

## హర్మూజ్ జలసంధి తెరుస్తాం.. ఆంక్షలు ఎత్తివేయండి

: అమెరికాతో ఇరాన్ డీల్?... అమెరికా, ఇరాన్ మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి చర్చలు




హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ సుముఖత

ఢిల్లీ: అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన అమెరికా, ఇరాన్ మధ్య వివాదానికి తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాలు 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడానికి

## విశాఖలో ఘనంగా బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకం ఆవిష్కరణ




- బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకం ఆవిష్కరణ
- ముఖ్య అతిథిగా హాజరైన ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు

2లో




## ఎబోలా ఎఫెక్ట్.. ఎయిర్‌పోర్టులపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు జారీ

అమరావతి: ఆఫ్రికాలో ఎబోలా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. కాంగో, ఉగాండా, సూడాన్ నుంచి వచ్చేవారికి వైద్య పరీక్షలు చేయాలని నిర్ణయించింది. విశాఖ, తిరుపతి, విజయవాడ విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎబోలాపై అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఓడరేవులతో పాటు రోడ్డు మార్గాల్లోనూ దృష్టి సారించాలని చెప్పారు. వైరస్ లక్షణాలున్న వారిని క్వారంటైన్ చేస్తామని మంత్రి తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో వైద్యం


## ఏఐ సాయంతో వైద్యం.. 'సంజీవని' సేవలను ప్రత్యక్షంగా వీక్షించిన చంద్రబాబు

- ★ రోగి నమోదు నుంచి మందుల పంపిణీ వరకు డిజిటల్ ప్రక్రియను పరిశీలన
- ★ ఏఐ ఆధారిత వైద్యం, వర్చువల్ కన్సల్టేషన్ విధానాలను ప్రత్యక్షంగా వీక్షించిన సీఎం
- ★ సాంకేతికతతో వైద్యులకు డాక్యుమెంటేషన్ భారం తగ్గి రోగులపై శ్రద్ధ పెరిగిందని వెల్లడి
- ★ కుప్పం, బెంగళూరు నిపుణులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహణ



అమరావతి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యాధునిక సాంకేతికతతో వైద్య సేవలు అందించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తూరు జిల్లాలో పర్యటించారు. యాదమరి మండలంలోని 'సంజీవని' ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆయన సందర్శించి, అక్కడ అందుతున్న డిజిటల్ వైద్య సేవల పనితీరును స్వయంగా సమీక్షించారు. టెక్నాలజీని అనుసంధానించి సామాన్యులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారనే అంశాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఒక రోగి పీహెచ్‌సీకి వచ్చినప్పటి నుంచి వైద్య పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకుని వెళ్లేంత వరకు జరిగే మిగతా 2 లో

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు.. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 'జీరో'నే




వైఎస్ కుటుంబ రక్త చరిత్ర తెలిసే.. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారన్న నారాయణ

అమరావతి: వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవరిదో

# తెలుగుజాతి ఆత్మ గౌరవ పండుగ మహానాడు

**- దేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన అన్న ఎన్టీఆర్**

**- 44 వసంతాల పసుపు పండుగ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న నేపథ్యాన్ని తెలంగాణ రాష్ట్ర టిడిపి నాయకులు మందడపు సుధాకర్ వివరించారు. ఆదివారం ఆయన " నేటి శుభోదయ" ప్రతినిధి కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలను తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా యువతకు దిక్సూచిలా లోకేష్ పని చేస్తున్నారు అని చెప్పారు. దేశమంతా కాంగ్రెస్ నియంతృత్వ పాలనలో అణచివేత రాజకీయాలకు పరాకాష్టగా మారిన వేళ,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో డిల్లీ కాంగ్రెస్ చక్రవర్తుల ముందు తెలుగు నాయకులు తలొగ్గి మోకరిల్లె వేళ, దేశ రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేస్తూ తెలుగు జాతి ఆత్మ గౌరవ పతాక ఎగురవేస్తూ రాజకీయ కురుక్షేత్రంలో పసుపు జెండా చేపట్టి ముందుకు వెళ్ళాలని నిర్ణయించారు. సమాజమే దేవాలయం అని కార్మికులు కర్షకులు మహిళా శక్తికి పెద్దపీట వేస్తూ అన్న ఎన్టీఆర్ నాయకత్వంలో పురుడు పోసుకున్న తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు నాయకృత్వంలో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తూ యువనేత లోకేశ్ నాయకత్వంలో నవ్యాంధ్ర ప్రగతికి బాటలు వేస్తూ, 44 వసంతాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కి వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ కి కార్యకర్తలకు నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్న ఎన్టీఆర్ పాలనలో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకంతో ఆహార భద్రతకు బాటలు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో వాటా హక్కుతో ఆడపడుచులకు అన్నలా మారిన ఎన్టీఆర్. మహిళలు వంటింటికే పరిమితం కాదని స్థానిక సంస్థల రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. మహిళా విద్యకు బాటలు వేస్తూ పద్మావతి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అని తెలిపారు. పేద విద్యార్థుల కోసం గురుకుల విద్యా సంస్థలు, పేదలకు పక్కా గృహ నిర్మాణం, అన్నదాతలకు అండగా వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ ఇచ్చిన హామీ ను గుర్తు చేశారు. దశాబ్దాల దోపిడి అణచివేతకు పాతర వేస్తూ తెలంగాణలో కరణం వ్యవస్థ రద్దు చేశారని తెలిపారు. ప్రజల వద్దకే పాలన కోసం మండల వ్యవస్థ ఏర్పాటు చేశారు. ఆహార భద్రత సంక్షేమం వ్యవసాయ రంగం బలోపేతం.కార్మికులకు పెద్దపీట వేస్తూ వేతన పెంపు, కార్మికుల హక్కుల పరిరక్షణ ట్రేడ్ యూనియన్స్ పటిష్ఠం చేశారని తెలిపారు. ప్రతి పేద వానికి కూడు గూడు నీడ కోసం రెండు రూపాయలకు కేజీ బియ్యం, పక్కా ఇళ్ళు జనతా వస్త్రాలు, ఆదర్శ రాజకీయాలకు బాటలు వేస్తూ రాజీవ్ గాంధీ హయాంలో లోక్ సభలో ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణ రాజకీయాలకు బాటలు వేసిన రాజర్షి అన్న ఎన్టీఆర్. జనతా ప్రభుత్వం ఏర్పాటులో చక్రం తిప్పిన ఎన్టీఆర్.

**- విజనరీ లీడర్ చంద్రబాబు**

అన్న ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టి మూడు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రతి గ్రామంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యా కమిటీలు ఏర్పాటు. సాగు నీటి సంఘాలు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో జన్మభూమి పథకంలో డొంక రోడ్డులకి మహర్దశ పట్టింది. ప్రతి గ్రామంలో తాగునీటి ట్యాంకు లు, సీసీ రోడ్లు,లింక్ రోడ్లు. స్కూల్ బిల్డింగ్ ల నిర్మాణం.ప్రతి గ్రామంలో డ్వాక్రా సంఘాలతో మహిళలకు ఆర్థిక స్వావలంబన స్వయం శక్తితో ప్రతి మహిళ ప్రగతి బాటలోపేద మహిళలకు దీపం పథకం,



కుట్టు మిషన్లుకుల వృత్తుల వారికి ఆర్థిక చేయూత నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. గ్రామాల్లో జీవన ప్రమాణాలు పెరిగేలా అబివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విధానాన్ని తెలిపారు. ప్రతి రెవెన్యూ డివిజన్ లో ఇంజనీరింగ్ కళాశాల, బీ.ఈ.డి కాలేజ్ లు, పీజీ కాలేజ్‌లుసెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు.సుపరిపాలన జవాబు దారి కోసం టెలీ కాన్ఫరెన్స్ లు.టెక్నో క్రాట్ సీఎం చంద్రబాబు.దేశ రాజకీయాల్లో అందరి కంటే ముందుగా ఐ టి కి బాటలు వేసి లక్షలాది మంది యువత విదేశాల్లో ఉద్యోగాలు వచ్చేలా అవకాశాలు కల్పించి సోషల్ రిఫార్మర్ గా నిలిచిన టెక్నో క్రాట్ సీఎం చంద్రబాబు నాయుడు .సైబరాబాద్ సృష్టికర్త గా ముందు తరాలకు తెలిసేలా చెరగని ముద్ర వేసిన అరుదైన విజనరీ లీడర్ చంద్రబాబు .

**- నవ్యాంధ్ర ప్రగతి రథ సారథి చంద్రబాబు**

రాష్ట్ర విభజనతో 2014 జూన్ 2 తేదీన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల ఆవిర్భావంతో పెద వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాటు అనుభవానికి జనం జై కొడితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవానికి ప్రతీకగా దేవతల కాలం నాటి అమరావతి రాజధాని గా శ్రీకారం చుట్టారు. గోదావరి జలాలతో ఆంధ్ర ప్రదేశ్ సశ్య శ్యామలంగా మార్చే పోలవరం ప్రాజెక్టు కు రూపకల్పన చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అబివృద్ధి గాడిలో పడుతున్న వేళ అవినీతి పునాదులు మీద అరాచకం చేస్తూ అధికార దాహంతో వై.ఎస్ జగన్ ఒక్క చాన్స్ కు జనం మర్యాద ఇస్తేజగన్ అరాచక అవినీతి పాలనకు రాష్ట్రం పతనావస్థకు చేరిన వేళ అన్యాయం పై ప్రశ్నిస్తే హక్కులు కాలరాసి ప్రాణాలు తీసే సైకో గ్యాంగ్ లు గంజాయి ముఠాలు భూకబ్జలతో రాష్ట్రం పాలెగాడి పాలనలో నిరంకుశం రాజ్యా మేలుతుంటే.చంద్రబాబు పాదయాత్ర యువనేత లోకేశ్ మీ కోసం యాత్రతో మరొక మారు తెలుగు జాతి ఆత్మ గౌరవం పిడికిలి బిగించి అవినీతి సామ్రాట్ ను గద్దె దించి తెలుగుదేశం కార్యకర్తలు మీసం మేలేసారు.విజనరీ లీడర్ చంద్రబాబు ని జగన్ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేస్తే దేశ వ్యాప్తంగా కాదు ప్రపంచ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒక రాజకీయ నాయకుడు కోసం సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఆందోనలు చేసిన చరిత్ర ఒక్క చంద్రబాబు కి మాత్రమే దక్కింది. 150 దేశాల్లో చంద్రబాబు పై అక్రమ కేసుకు వ్యతిరేకంగా ఆందోళన లు దేశంలో ఏ నాయకుడికి దక్కని గౌరవం దక్కింది.తాత ఎన్టీఆర్, క్రమశిక్షణ, తండ్రి చంద్రబాబు దార్శనికత తో యువనేత లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం మరో మూడు దశాబ్దాలు విజయ పతాక ఎగుర వేయాలని కోరుకుందాం. అన్న ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా దివంగత ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పిస్తూ.

## నడి ఎండలో ప్రయాణికులు.

## బస్టాండ్, బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు

**మరుగుదొడ్లు లేక మరో అవస్థ.**

**నాయకులు, అధికారులు పట్టించుకోరా**



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్, బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు అన్నీ కావు . నడి ఎండలో నిలబడాల్సిన పరిస్థితి దాపరించింది అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి నిత్యం వేలాదిమంది ప్రయాణికులు, వందలాది బస్సు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం వెళ్లాలంటే ఏన్కూరు సెంటర్ గా ఉంది .దీంతో ప్రయాణికుల సంఖ్య అధికంగా ఉంటుంది. మండలంలోని 21 గ్రామాల ప్రజలు ఇక్కడి నుంచే ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కనీసానికి బస్సు షెల్టర్, బస్టాండ్ అయినా లేకపోవడంతో నడీ ఎండలో నిలబడి బస్సు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి. మండలానికి ఇప్పటివరకు బస్సు షెల్టర్, బస్టాండ్ లేకపోవడంతో ప్రధాన రహదారి ప్రక్కన ఉండే చెట్టు నీడ ఆధారం. రోజు రాజకీయ నాయకులు, అధికారులు ఈ పరిస్థితి అంతా గమనిస్తున్నప్పటికీ ఒక అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. మాకు ఓట్లు కావాలి ప్రయాణికులతో మాకు పని ఏంటి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు అంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మరుగుదొడ్లు సౌకర్యం లేకపోవడంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగం గానే ఉంది. నాయకులకు ఓట్లు కావాలి ఇలాంటివి పట్టవా అంటూ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు ఎండకు తట్టుకోలేక షాపు దగ్గరికి వెళ్లి తల దాచుకున్నామంటే షాపు యజమానులు పచ్చి బూతులు తిడుతున్నారని మహిళా ప్రయాణికులు తెలిపారు. రోడ్డు పక్కన వాహనాలు నిలిపిన షాపు యజమానులు పచ్చి బూతులు తిడుతున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎండలకు తట్టుకోలేక ఆటోలను, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన వస్తుందని తెలిపారు. ఎండలు మగ్గిపోతున్న ప్రయాణికుల పరిస్థితిని చూసి అయినా బస్సు షెల్టర్ , బస్టాండ్ అయిన నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. నడి ఎండలో పిల్లలు ,పెద్దలు, మహిళలు వృద్ధ ప్రయాణికులు ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్నారు. మరోవైపు రహదారి విస్తరణ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కొత్తగూడెం వైపు నిలుచువాలంటేబిసరైన నీడ లేక ప్రయాణికులు ఎండలోనే అల్లాడిపోతున్నారు. ప్రయాణికుల దయనీయమైన పరిస్థితిని గమనించి నాయకులు, అధికారులు స్పందించి వెంటనే బస్టాండు, బస్సు షెల్టర్ అయినా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ భీమా'

**- పేదరికంపై కాంగ్రెస్ సమరం**

**- రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల భీమా రక్షణ - మహిళా సంఘాలకు రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు - సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లతో ప్రజా సంక్షేమమే లక్ష్యం**

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, నిరుపేదల ముంగిటకే సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా ప్రకటించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక 'ఇందిరమ్మ భీమా' పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. కులమతాలకు అతీతంగా, పేద ధనిక భేదం లేకుండా రాష్ట్రంలోని కోటీ 15 లక్షల కుటుంబాలకు ఈ భీమా రక్షణ కవచంలా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు కనీసం లక్ష రూపాయల సాయం కోసం చెప్పులరిగేలా తిరిగినా ఫలితం లేకపోయిందని భట్టి విమర్శించారు. అటువంటి దుస్థితి పునరావృతం కాకూడదనే ఉద్దేశంతోనే, ప్రమాదవశాత్తు కుటుంబ యజమానిని కోల్పోయిన ప్రతి ఇంటికీ రూ. 5 లక్షల భీమా వర్తింపజేయాలని ప్రాజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనికి సంబంధించి అధికారులు త్వరలోనే ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.

**- వ్యాపార వేత్తలుగా మహిళలు**

మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అందులో భాగంగా మే 27వ మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు కేటాయించే పథకాన్ని ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు.



**- లక్ష కోట్లకు వడ్డీలేని రుణాలు**

మహిళా సంఘాలకు ఏటా రూ. 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైతే దీనిని రూ. లక్ష కోట్లకు పెంచుతామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. త్వరలోనే మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకంగా 550 ఆర్టీసీ బస్సులను కేటాయించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**- గ్రామాల్లో 'సన్నబియ్యం' పండుగ**

మార్కెట్లో కిలో రూ. 50-55 పలుకుతున్న మేలు రకం సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సగర్వంగా ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున నేరుగా పేదల ఇళ్లకే సన్న బియ్యాన్ని పంపిస్తామని చెప్పారు.

**- గృహజ్యోతితో 53 లక్షల కుటుంబాలకు లబ్ధి**

రాష్ట్ర వ్యాప్తంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండటం వల్ల రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు కరెంటు బిల్లుల భారం తప్పిందని అన్నారు. అనేక గ్రామాల్లో 95 శాతం ప్రజలు 'జీరో' బిల్లులు పొందుతున్నారని ఆయన వివరించారు.

**- సొంతింటి కల రాకారం**

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను వంచించిందని భట్టి ఆరోపించారు. తమ ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. నిన్నటి క్యాబినెట్ సమావేశంలో మరో 2 లక్షల ఇళ్లను అదనంగా మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్య లక్ష్యమని అని చెప్పారు. ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక కార్యకర్తలే దగ్గరుండి గృహప్రవేశాలు చేయించాలని సూచించారు.

**- అల్పాహారంతో విద్యార్థులకు భరోసా**


ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతో దేశంలోనే తొలిసారిగా ఉచిత 'బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ప్రవేశపెట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

**- ప్రతి గింజను కొంటాం**

రైతుల పండించిన ప్రతి మొక్కజొన్న గింజను, ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని రైతులకు ఉప ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. దేశంలో ఎక్కడా మొక్కజొన్న కొనుగోళ్లు జరగకపోయినా, తెలంగాణలో పండిన ప్రతి మొక్కజొన్న గింజను, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ...

## జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన

## చెక్‌పోస్టులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగడానికి వీలులేదు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయండి.వాహనాల తనిఖీ, బీట్, పెట్రోల్లింగ్ విధుల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదు.. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పుల్కల్, ఎంఎన్ఆర్, కవలంపేట్, ఇంద్రకరణ్, కొండాపూర్, మునిపల్లి చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలు నిర్వహించే సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి, లైట్ బ్యాటన్‌లను వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు.అదేవిధంగా ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా తప్పుడు వార్తలను ప్రచారం చేసినా, సోషల్ మీడియాలో అసత్య సందేశాలను ఫార్వర్డ్ చేసినా అలాంటి సంఘ విద్రోహ శక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ రోడ్డులో శుభం గ్రాండ్

## బంక్వెట్ హాల్స్ ప్రారంభించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, ఐఆర్ఎస్ అధికారి ప్రదీప్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్ రోడ్డులో నెలకొల్పిన శుభం గ్రాండ్ బంక్వెట్ హాల్స్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి" మన వాయిస్ గ్లోబల్ మీడియా"యజమానులు యల్లా వరప్రసాద్, మద్దిశెట్టి వెంకటేశ్వర రావుల (ఏం.వీ.రావు) ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లిలో నెలకొల్పిన శ్రీశ్రీ బంక్వెట్ హాల్స్ వినియోగదారుల మన్ననలు చూరగొనడంతో వరప్రసాద్,ఏం.వీ.రావులు తమ వ్యాపారాన్ని మరింత విస్తరింపజేస్తూ కొండాపూర్ లో శుభం పేరుతో హాల్స్ ఏర్పాటు చేశారన్నారు.డిజిటల్ మీడియాతో పాటుగా వీరు ఆతిథ్య,నిర్మాణ రంగాలలో కూడా గొప్పగా రాణించాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక తెలిపారు. శుభం బంక్వెట్ హాల్స్ ను ప్రారంభోత్సవానికి విచ్చేసిన రవిచంద్ర, రంగనాథ్, లక్ష్మీ నారాయణ, ప్రదీప్ కుమార్ లకు వరప్రసాద్, ఎం.వీ.రావులు మేళతాళాలతో సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు బహుకరించారు.


# పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**


**- యాసంగి ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కు అభినందనలు**

**- సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి- ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయి- గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు- మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి- ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి పాల్గొన్న డిప్యూటీ సిఎం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా కొనుగోలు నిర్వహించిన పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేశారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 1,23,560 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, అందులో 1,12,922 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉందని, మరో 16 వేల టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధి లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం కూడా వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో పంట అవశేషాలను కాల్చకుండా టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులను అశ్వీరదించిన ప్రజాప్రతినిధులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం జెత్య తండాలో మేఘన--అజయ్ పంచ కట్టు, చెవికుట్టు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హర్యాతండా గ్రామ ఉప సర్పంచ్ బానోతు శ్రీను, ఒకటో వార్డు సభ్యులు వాంకుడోత్ చందర్, తమ మిత్రులతో కలిసి హాజరై, వధూవరులు మేఘన -- అజయ్ లను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేఘన -- అజయ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు సంప్రదాయబద్ధంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## కమిషన్ కలవడానికి- ఢిల్లీకి వెళ్లిన మందకృష్ణ మాదిగ



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళీ ఆర్షం)నేటి శుభోదయ( మే 24);దళిత క్రైస్తవుల సామాజిక ఆర్థిక పరిస్థితులపై ఏర్పాటు చేయబడిన జస్టిస్ కేజీ బాలకృష్ణ కమిషన్ కలవడానికి ఆదివారం ఢిల్లీకి ప్రయాణమై వెళుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తో కాజీపేటలో రైల్వే స్టేషన్లో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడారు. హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎం ఎస్ పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న కాపు, మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ మాజీ బుల్లెట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, మండరాజ్ మాదిగ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో ఆదివారం ,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను కలిశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ క్రైస్తవ మతంలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మందకృష్ణ మాదిగ అనేక రిపోర్ట్స్ సమర్పించనున్నారని నాయకులు తెలిపారు .

## "నిరుపేదల" అవసరాలు తీరుస్తున్న "గాంధీబట్టలు బ్యాంక్"



మధిర, నేటి శుభోదయ ::: ఆపదలో కొందరు ఎదుటి వారిని అడగ లేక ఉన్న దాని తోనే సర్దుకోవాలి అని మొహమాట పడుతుంటారు. అలాంటి వారికీ మేమున్నాము, మీకేమి కావాలన్నా దాతలను చైతన్య పరచి మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంక్, హెల్పింగ్ హోమ్ ద్వారా ఉచితంగా కావల్సిన దుస్తులు సామాన్లు పేదవారికీ ప్రతి ఆదివారం మధిర పట్టణం లో స్థానిక అజాద్ రోడ్ లో ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య బృందం తన గృహంలో నిర్వహిస్తున్న సేవా సహాయ కార్యక్రమంనకు పలువురు దాతలు దయార్ద హృదయంతో ముందుకు వచ్చి వారికీ గృహంలో ఉన్న అదనపు బట్టలు సామానులు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని కొండయ్య ప్రతి ఒక్కరుకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఈ వారం సహాయపడిన దాతలు ప్రముఖ కాకతీయ కమ్మజన సేవా సమితి సభ్యులు, 16 వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు (బుల్లెట్ నాగేశ్వరావు), హైదరాబాద్ నివాసి ఖమ్మంపాడు జన్మ స్థలం మువ్వా శివరామకృష్ణ (సాఫ్టవేర్ ఉద్యోగి ), ఆర్య వైశ్య మిత్రులు మహంకాళి వాసు, గోల్డ్ వర్క్ నిర్వహ కులు మల్లా చారీ, తూములూరు సింధూ, కెమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్ ఇంకా అనేక మంది అజ్ఞాత దాతలు ఈ బ్యాంక్ కు వితరణ చేయగా కృష్ణా, ఖమ్మం జిల్లాలో ఉన్న కొంతమంది నిరుద్యోగ పిల్లలు పేద కుటుంబాలకు అవసరం పడుతున్నాయని కొండయ్య వివరించారు.

## ప్రముఖ న్యాయవాది కాజా మొహిజుద్దీన్‌పై దాడి దారుణం

### -- వికారాబాద్ ఐఎల్‌పిఎ కమిటీ తీవ్ర ఖండన

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ అవుటి




వికారాబాద్ మే 24నేటి శుభోదయ:వికారాబాద్ జిల్లా న్యాయవాద సంఘం ఐఎల్‌పిఎ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ ఆవుటి ప్రముఖ హైకోర్టు న్యాయవాది కాజా మొహిజుద్దీన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఇంటి నుండి బయటకు వచ్చి ప్రయాణం ప్రారంభించిన సమయంలో వేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని కారు ఢీకొట్టి అక్కడి నుండి పరారైన ఘటన అత్యంత దారుణమని పేర్కొన్నారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మొహిజుద్దీన్ మృతి చెందడం న్యాయవాద వర్గాలను కలచివేసిందన్నారు.సమాజంలోని అన్ని వ్యవస్థలకు ప్రధాన స్థంభంగా నిలిచే న్యాయవ్యవస్థకు సరైన రక్షణ లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, ఇటువంటి సంఘటనలు న్యాయవ్యవస్థకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక న్యాయవాదికే రక్షణ లేని పరిస్థితి ఏర్పడటం బాధాకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, న్యాయవాదులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించేలా చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడే విధంగా చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన ఈ ఘటన పూర్తిగా కుట్రపూరితంగా, పథకం ప్రకారం జరిగినట్లు అక్కడి సీసీ కెమెరాల ఆధారంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ ఘటనకు పాల్పడిన వారిని త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయాలని కోరారు.వక్ఫ్ బోర్డు అంశంపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్న కాజా మొహిజుద్దీన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టంలో తగిన సవరణలు చేసి కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని రాజశేఖర్ ఆవుటి కోరారు.

# మళ్లీ కేసీఆర్ సీఎం కావడం ఖాయం

### గులాబీ క్యాడర్ లో జోష్ నింపుతున్న 'సార్' మంత్రం




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహాన్ని, అదే సమయంలో భవిష్యత్తుపై గట్టి ధీమాను వ్యక్తం చేస్తున్నాయి.ఇటీవల పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటును పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ మాట్లాడుతుంటే, రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపకుండా మౌనంగా ఉండిపోయారని మండిపడుతున్నారు. అదే స్థానంలో గులాబీ జెండా (బీఆర్ఎస్) ఎంపీ ఉండి ఉంటే అసలు ఊరుకునేవారా, పార్లమెంట్‌ను స్తంభింపజేసేవారు కదా అని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలిపేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తిరిగి కేసీఆర్‌ను అధికారంలోకి తెచ్చుకోవాలనే బలమైన ఆకాంక్ష జనాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెబుతున్నారు.

### - హైదరాబాద్ అభివృద్ధి కేసీఆర్ మార్క్

హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం కొండపోచమ్మ సాగర్‌ను నిర్మించిందని, అక్కడి నుంచి గ్రావిటీ కాలువ ద్వారా గండిపేటకు గోదావరి నీళ్లను తీసుకొచ్చేలా అద్భుతమైన ప్రణాళిక చేసిందని గుర్తు చేస్తున్నారు. మూసీ నదిపై 15 బ్రిడ్జీలను మంజూరు చేయడంతో పాటు, ఉప్పల్ భగాయత్ నుంచి నాగోల్ వరకు మూసీ సుందరీకరణ చేపట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేస్తున్నారు. కానీ, ఇప్పుడు కేసీఆర్ హయాంలో కట్టిన బిల్డింగ్‌లు, ఫ్లైఓవర్లకు సీఎం రేవంత్ రెడ్డి కేవలం రిబన్ కటింగ్‌లు చేస్తూ 'కటింగ్ మాస్టర్'గా మారాడని ఎద్దేవా చేస్తున్నారు. కేవలం 16 వేల కోట్లతోనే మూసీ సుందరీకరణ సాధ్యమైతే, లక్ష కోట్లు ఎందుకు కేటాయిస్తున్నారని ప్రశ్నిస్తే ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతోందని, అంబర్‌పేటలో వేలాది ఇళ్లను కూల్చేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపిస్తున్నారు.

### - విద్యుత్ మీటర్ల కుట్ర, రేవంత్ లొంగుబాటు

కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఒత్తిడులు తెచ్చినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ ఉన్నంత కాలం రైతుల బావుల వద్ద గానీ, ఇళ్లలో గానీ కరెంట్ మీటర్లు పెట్టనివ్వలేదని గుర్తు చేస్తున్నారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి తనపై ఉన్న కేసుల భయంతో ప్రధాని మోడీ 'తానా' అంటే 'తందానా' అంటూ రాష్ట్రంలో మామూలు మీటర్లు తీసేసి ప్రీపెయిడ్ మీటర్లు, రైతుల ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మీటర్లు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడుతున్నారు. ఉచిత కరెంట్ అంటూనే వెనుక నుంచి మీటర్లు తెస్తున్న ఈ ఇందిరమ్మ రాజ్యం పోవాలంటే మళ్లీ కేసీఆర్ రాక తప్పదంటున్నారు.

### - ఎస్ఐఆర్ (సార్) బాధ్యత కేసీఆర్ పునరాగమనం

పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే ఎస్ఐఆర్ (సార్) విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నాలుగు ముఖ్యమైన పనులు చేయాల్సి ఉంటుంది. చనిపోయిన వారి ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, అలాగే అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడం మొదటి రెండు పనులు. దీంతో పాటు నియోజకవర్గం వదిలి వెళ్లిపోయిన వారి ఓట్లను తొలగించడం, కొత్తగా నియోజకవర్గంలోకి వచ్చిన వారి ఓట్లను నమోదు చేయించడం లాంటి పనులపై బీఆర్ఎస్ కార్యకర్తలు దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. మరో ఏడాదిన్నర పాటు ఓపిక పడితే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయన వస్తేనే రాష్ట్రానికి మంచి రోజులొచ్చి, భూముల ధరలు పెరుగుతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లు కూలగొట్టే ఈ కాంగ్రెస్ పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో మళ్లీ గులాబీ జెండా ఎగరాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు.

## జమాయమ్మ, జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2 విజేతలకు బహుమతి అందజేసిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టుకు రూ.1 లక్ష బహుమతి అందజేసిన నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో వారం రోజులుగా కొనసాగిన "జమాయమ్మ జగ్గారెడ్డి క్రికెట్ టోర్నమెంట్--సీజన్ 2" ఘనంగా ముగిసింది. స్థానిక యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల జగ్గారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఎన్‌జీసీసీ టీ జే ఆర్ సంగారెడ్డి జట్టు విజేతగా నిలిచి రూ.1 లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకోగా, రన్నరప్‌గా నిలిచిన నిరంజన్--11 పటాన్‌చెరు జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేశారు.అదేవిధంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విభాగాల్లో ప్రత్యేక నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ పర్యవేక్షణలో, నిర్వాహకులు సర్ఫరాజ్, అజర్, ఫహీం, యబా, ఇమ్రాన్ సమన్వయంతో పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.




### "క్రీడలు యువతకు క్రమశిక్షణ నేర్పిస్తాయి"

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రమశిక్షణ, సమయపాలన వంటి విలువలు క్రీడల ద్వారా అలవడతాయని ఆమె అన్నారు.


### ఇండోర్ స్టేడియానికి రూ.10 కోట్లు

సంగారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి జగ్గారెడ్డి సహకారంతో రూ.10 కోట్ల నిధులు మంజూరైనట్లు నిర్మల జగ్గారెడ్డి వెల్లడించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ హఫీజ్ షేక్ షఫీ, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుక..మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళీ అర్షం)ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం నాడు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , డిసిసి జిల్లా అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జన్మదిన కేక్ కట్ చేసే,అనంతరం ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,కాంగ్రెస్ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి
## : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి అనే సామెత ను కాంగ్రెస్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ దిశగా ప్రజలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సుడా చైర్మన్ గా పువ్వాళ దుర్గాప్రసాద్ సన్మాన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుడా నూతన చైర్మన్‌గా నియమితులైన పువ్వాళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు. తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంత పెద్ద సంఖ్యలో తరలిరావడం చూస్తుంటే, పార్టీలో ఒకరికి పదవి వస్తే మిగతా నాయకత్వం ఎంత సంతోషిస్తుందో చెప్పడానికి ఇది ఒక మంచి నిదర్శనం అని చెప్పారు. స్థంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలు వస్తాయి. దాదాపు జిల్లా మొత్తం దీని పరిధిలోనే ఉంటుంది అని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం తెలంగాణ ప్రాంతంలో రాజకీయ పార్టీలు, ఉద్యమాలు ప్రారంభం కావడానికి కంటే ముందే, గ్రంథాలయ ఉద్యమం ద్వారానే పెద్ద ఎత్తున చైతన్యం, ఉద్యమాలు నడిపాయి అని గుర్తు చేశారు. ఈ గ్రంథాలయ ఉద్యమానికి ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, మధిర, జనగామ ప్రాంతాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గ్రంథాలయం అనేది ప్రజలపై తీవ్ర ప్రభావం చూపే ఒక గొప్ప వ్యవస్థ అని, పజలకు కావలసిన సమాచారాన్ని అందిస్తూ వారి మధ్యకు వెళ్ళడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.నూతనంగా నియమితులైన చైర్మన్లు ఇద్దరూ తమకున్న అనుభవాన్ని మొత్తాన్ని ఉపయోగించి, జిల్లా ప్రజల కోసం ఎంతో నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి అని హితవు పలికారు. ఈ రెండు సంస్థల ద్వారా ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి, వనరుల కొరత




లేకుండా చూసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు. అధికారుల ద్వారా కావలసిన సమన్వయాన్ని ఏర్పాటు చేయడానికి ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని చెప్పారు. ?రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించడానికి తామంతా సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొని, పార్టీ జెండాను భుజాన వేసుకుని నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకుడిని ఈ ప్రభుత్వం గుర్తుపెట్టుకుంటుంది, గౌరవిస్తుంది అని చెప్పారు. గత దశాబ్ద కాలంలో (2014 నుండి 2023 వరకు) పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిలబడి పోరాటం చేసిన ఏ ఒక్క నాయకుడిని ఈ ప్రభుత్వం వదిలిపెట్టదని, అందరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.ఎంతో మంది త్యాగాలు, పోరాటాల వల్ల సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని, గత పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజల అవసరాలను పక్కన పెట్టి, కేవలం కేసీఆర్ కుటుంబ అవసరాల కోసమే వాడుకుందని విమర్శించారు.తెలంగాణ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందకుండా చేస్తూ, ఒక కుటుంబ దోపిడీకి రాష్ట్రాన్ని గురిచేసి సర్వనాశనం చేశారు అని తెలిపారు.ఆనాడు తాము అసెంబ్లీలో జానారెడ్డి నాయకత్వంలో ప్రభుత్వంపై పోరాడుతున్న సమయంలో, కార్యకర్తలు పార్టీ కోసం నిలబడినా, గెలిచిన కొందరు నాయకులు మాత్రం కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్ళిపోయారని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలోని ఇల్లందు ఎమ్మెల్యే కూడా అలానే వెళ్ళిపోయారని ప్రస్తావించారు. ఎన్నో కష్టాల మధ్య టికెట్ ఇప్పించి గెలిపించిన వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సామాన్య సర్పంచ్ స్థాయి నుండి మంత్రి పదవి వరకు అన్ని అవకాశాలు కల్పించినప్పటికీ, మాట్లాడుతూనే మధ్యలో పార్టీని వదిలిపెట్టి వెళ్ళిపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఎందుకు రావాలో, వచ్చిన తర్వాత ప్రజలకు ఏం చేయాలో స్పష్టమైన హామీలతో, ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగానే అధికారంలోకి వచ్చింది.?గతంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎన్నో అవకాశాలు, మంత్రి పదవులు పొందిన వనమా వెంకటేశ్వరరావు లాంటి వారు, అలాగే పాలేరు నుండి గెలిచిన ఉపేందర్ రెడ్డి లాంటి అనేకమంది శాసనసభ్యులు తాము చూస్తుండగానే పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరారు. 2018 నుండి 2023 వరకు అసెంబ్లీలో కేవలం ఐదుగురు కాంగ్రెస్ శాసనసభ్యులు మాత్రమే మిగిలినప్పటికీ, ఏ ఒక్క మండల, గ్రామ స్థాయి కార్యకర్త లేదా నాయకుడు ఎ ా రీ ట ని వదిలిపెట్టలేదు.?గతంలో ఐతం సత్యంకు వయసు సహకరించక పోయినా, ఆ తర్వాత పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎస్సీ, బీసీ, మైనారిటీ, మహిళా, కిసాన్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ వంటి అనుబంధ సంఘాల అధ్యక్షులందరూ జెండాలను భుజాన వేసుకుని పార్టీని కాపాడుకున్నారు. వారి త్యాగాలను, కష్టాన్ని ఈ ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు భట్టి తెలిపారు. కార్యకర్తలందరి కృషితోనే ఈరోజు ఖమ్మం జిల్లాలో అత్యధిక సీట్లు గెలుచుకున్నామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో ఖమ్మం జిల్లా అత్యంత ప్రముఖ పాత్ర పోషించిందని గర్వంగా ప్రకటించారు.





## ఉపాధి హామీ పథకంలో కొత్త చట్టం- జూలై 1 నుంచి అమలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: కేంద్ర ప్రభుత్వం దేశ గ్రామీణ ప్రాంతాల ముఖచిత్రాన్ని మార్చే దిశగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది దశాబ్దాలుగా అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో, కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. కొత్తగా తీసుకు వచ్చిన వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీ వికమిషన్ గ్రామీణ, వీబీ-జీరామ్ జీచట్టం- 2025 ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ చట్టం అమలు ఎలా, పనుల పర్యవేక్షణ బాధ్యత ఎవరిది, పథకానికి ఎవరు అర్హులు, పని దినాలెన్ని, వేతనాల చెల్లింపులు ఎలా, రాష్ట్ర ప్రభుత్వాల విధులేంటి అన్న అంశాలను అందులో పేర్కొంది. లబ్ధిదారులు ఉపాధి హామీ చట్టం నుంచి వీబీ-జీరామ్‌జీ చట్టానికి మారే ప్రక్రియను వివరించింది. ఈ చట్టం దేశవ్యాప్తం గా జూలై 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలుంటే జూన్ 21 లోగా తెలియ జేయాలని రాష్ట్రాలను, నిపుణులను, సంస్థలను, ప్రజా సంఘాలను కోరింది. ముసాయిదాలో పేర్కొన్న దాని ప్రకారం వీబీ- జీరామ్‌జీ చట్టం అమలుకు కేంద్ర స్థాయిలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఇందులో కేంద్రగ్రామీ ణాభివృద్ధి శాఖ, నీతి ఆయోగ్ నుంచి ప్రతి నిధులు, కేంద్రమంత్రులు, రాష్ట్రాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. ఇక, కేంద్రస్థాయి లోనే సెంట్రల్ గ్రామీణ్ రోజ్‌గార్ గ్యారంటీ కౌన్సిల్ పనులను పర్యవేక్షిస్తుంది. చట్టం అమలును చేస్తుంది. ఈ చట్టంలో ఒక కూలీకి ఏడాదిలో కల్పించాల్సిన పని దినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచారు. కూలీలు కోరిన 15 రోజుల్లోగా పని ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే, వారికి భృతిని చెల్లించాలి. పని కల్పించడం ఆలస్యమైన మొదటి 30రోజుల్లో రోజువారీగా కనీసం పావు వంతు వేతనం చెల్లించాలి. తర్వాత కూడా పని కల్పించక పోతే సగం వేతనాన్ని చెల్లించాలని ముసా యిదా నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కేవైసీ చేసుకున్న వారందరినీ కొత్త చట్టం కింద గుర్తిస్తారు.

## గులాబీ జెండాతో గ్రామాలన్నీ మార్మోగాలి

**కేసీఆర్ పిలుపుతో బోనకల్ మండలంలో సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం**

**యువతతోనే పార్టీకి కొత్త ఊపు వస్తుంది : నాయకులు**



బోనకల్, మే 24:తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధినేత కె సి ఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం బోనకల్ మండలంలో పార్టీ సభ్యత్వ నమోదు అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించారు. మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బోనకల్ మండలం మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు బానోత్ కొండ మాట్లాడుతూ ...మండలంలోని 22 గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నాయకులు సమన్వయంతో పని చేసి భారీ సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేయాలని కోరారు. పార ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పని చేస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. కేసీఆర్ పిలుపు మేరకు ప్రతి గ్రామంలో బాధ్యతాయుతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని



సూచించారు. బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ యువతే పార్టీకి ప్రధాన బలం అని, యువశక్తితోనే రాజకీయాల్లో కొత్త ఊపు వస్తుందని పేర్కొన్నారు. యువతను ముందుకు తీసుకువచ్చి కేటీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వడ్డే నరేష్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. షేక్ నజీర్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో యువతే ఈ ప్రభుత్వానికి గట్టి సమాధానం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల పార్టీ అధ్యక్షుడు దొప్ప కృష్ణ, బాలు శ్రీను, దొప్ప ప్రసాద్, పర్వతాలు, షేక్ జానీ, షేక్ బాబు, సునీల్, వెంకట్రావు, బొడ్డుపల్లి సాయి, బొడ్డుపల్లి నరసరావు, పండగ గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా పొలాలను పరిరక్షించాలి

**: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**– రైతులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలి : మాజీ మంత్రి పువ్వాడ**

**– పంట పొలాలు దగ్ధమైన ఘటనలపై ఆందోళన వ్యక్తం చేసిన పువ్వాడ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతులు పంట అవశేషాలను కాల్చే క్రమంలో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇటీవల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అగ్ని ప్రమాదాలతో రైతుల పంట పొలాలు దగ్ధమైన ఘటనలపై పువ్వాడ ఆందోళన వ్యక్తంచేశారు. ఓ వైపు పంటలు అమ్ముకునేందుకు రైతులు అవస్థలు పడుతుంటే మరోవైపు పొలాల్లో అగ్ని ప్రమాదాలతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇలాంటి ఘటనల దృష్ట్యా పంటల బీమాను అమలు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని పంట అవశేషాలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించి నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి పువ్వాడ సూచించారు. చిన్న తప్పిదంతో చుట్టు పక్కల రైతుల పొలాల్లో ఉన్న పైపులు, మోటర్లు, స్టార్టర్లు, కరెంటు తీగలు, పంట ఉత్పత్తులు తగలబడిపోయి తీవ్రమైన ఆర్థిక నష్టం రైతులకు వాటిల్లిందని అప్పుల చేసి అహర్నిశలు కష్టపడి సాగు చేసిన పంటలు కాలిపోతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని పువ్వాడ చెప్పారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.

## ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటును కాపాడుకోవాలని నాగరిక వికాస్ కేంద్ర రాష్ట్ర సమన్వయకర్త మహమ్మద్ జునేద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జమాతే ఇస్లామి కార్యాలయంలో నాగరికత వికాస్ కేంద్ర ఖమ్మం యూనిట్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ అధ్యక్షతన జరిగిన ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సులు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సై ఆర్ ప్రక్రియలో తమ ఏరియా బిఎల్ఓ తో సంప్రదించి చేసుకొని ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. మరొక అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అబ్దుల్ ఖాలిక్ మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టులో తమ పేరుని గుర్తించి ప్రస్తుత ఓటర్ ఐడి తో బిఎల్ఓ వద్ద ప్రీమ్యాపింగ్ చేసుకొని తమ కుటుంబ సభ్యుల ఓట్లను చేర్చుకోవాలని తెలియజేశారు. ఈ ప్రక్రియ సజావుగా కొనసాగడానికి విద్యావేత్తలు మేధావులు తగిన శ్రద్ధ తీసుకొని ఏ ఒక్క ఓటు డిలీట్ కాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం, జమాతే ఇస్లామీ హింద్ బాధ్యులు మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ యూసఫ్ షరీఫ్, సమీ, ఇలియాజ్, అబ్దుల్ రజాక్ పట్టణంలోని యువకులు విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధికి మరో మైలురాయి..

## ఎయిర్‌పోర్ట్ పనులకు టెండర్ల ఆహ్వానం.!!

రజాకార్లనాటి ఎయిర్పోర్ట్ విమానాశ్రయం:



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళీ అర్థం) నేటి శుభోదయ( మే 24);తెలంగాణ రాష్ట్రంలో విమాన ప్రయాణ సదుపాయాల విస్తరణకు కీలక ముందడుగులు పడుతున్నాయి. ఈ మామునూరు ఎయిర్పోర్టుకు గత 60 సంవత్సరాల క్రితం , రజాకార్ల కాలంలో ఢిల్లీ నుండి యుద్ధ విమానాలు కూడా వరంగల్ చేరుకుని యుద్ధం జరిపినట్లు సమాచారం. ప్రస్తుతం శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కు తోడుగా త్వరలో మరో విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. ప్రస్తుత హనుమకొండ ,వరంగల్ జిల్లా సమీపంలో ఉన్నసమీపంలో ఉన్న మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించి ఆధునికంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలను వేగవంతం చేస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వరంగల్ ప్రజల ఆశ త్వరలోనే నెరవేరనుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల కోసం




అధికారులు తాజాగా టెండర్లు ఆహ్వానించారు. ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు ఈ వివరాలను వెల్లడించారు. రన్‌వే విస్తరణకు అవసరమైన భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు, హెచ్చరిక బోర్డుల ప్రతిష్ఠాపన, ప్రాంగణంలో పెరిగిన ముళ్ల పొదలు మరియు చెట్ల తొలగింపు వంటి పనులతో పాటు భూసార పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. అనుమతులు, భూసేకరణ తదితర ప్రక్రియలను 180 రోజుల వ్యవధిలో పూర్తి చేయడానికి టెండర్ దారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. టెండర్ దాఖలు ప్రక్రియకు సంబంధించిన అర్హతలు, నిబంధనలను కూడా అధికారులు వెల్లడించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్ణీత 180 రోజుల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

## ఖమ్మం కాంగ్రెస్ నాయకులు కాలం రవీంద్ర రెడ్డి, తిరుపతి రావు లను ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆరోగ్య సమస్యతో బాధ పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీంద్ర రెడ్డి ను రాపర్తి నగర్ నివాసంకు వెళ్లి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఖమ్మం నగరం 27వ డివిజన్ లో ఆరోగ్య సమస్యతో బాధ పడుతున్న తిరుపతి రావు కు శ్రీనివాస నగర్ నివాసనికి వెళ్లి పరామర్శించారు.



?ధైర్యంగా ఉండాలి చికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్న ఎంపీ.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి వెంట మాజీ కార్పొరేటర్ దొడ్డ నగేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఉమ్మనేని కృష్ణ, నూకల అభినవ్ రెడ్డి, తల్లూరి గంగాధర్, మొగిలిచర్ల సైదులు, చల్ల రామకృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు మరియు కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని బల్లెపల్లి ఒకటోవ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కానుగుల రాధాకృష్ణ కుమారుని వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహుకరించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ఉమ్మనేని కృష్ణ, మొగిలిచర్ల సైదులు, చల్ల రామకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన పూల వ్యాపారి

**చేకూరి నాగయ్యకు ఘన నివాళి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: శుక్రవారం రోజు వడదెబ్బ తగిలి ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ వర్కర్ చేకూరి నాగయ్య అలియాస్ పక్షి మృతి చెందారని పూల వ్యాపారులకు నాగయ్య మృతి విషయం ఆలస్యంగా తెలవడంతో ఆదివారం పూల వ్యాపారుల సంఘం యూనియన్ ఆఫీస్ వద్ద నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూల వ్యాపారులు మాట్లాడుతూ చేకూరి నాగయ్య ఎంతో మంచితనంతో,సహృదయంతో అందరితో కలిసిమెలిసి ఉండేవారని గుర్తుచేసుకున్నారు. వడదెబ్బ కారణంగా మరణించిన అనంతరం అన్నం ఫౌండేషన్ సభ్యులు చేకూరి నాగయ్య మృతదేహాన్ని తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పూల వ్యాపారులు, యూనియన్ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో వైద్య సదస్సులో పాల్గొన్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి




వికారాబాద్ మే 24నేటి శుభోదయ: కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించిన వైద్య ఆరోగ్య సదస్సులో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగం కన్వీనర్, వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య రంగంలో ఉపయోగిస్తున్న అత్యాధునిక వైద్య పరికరాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. సదస్సులో పాల్గొన్న పలువురు ప్రముఖ వైద్యులను మెమెంటోలు అందించి సత్కరించారు. వైద్య రంగంలో సాంకేతిక అభివృద్ధి ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని, ఆధునిక వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రభుత్వం మరియు వైద్య నిపుణులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# సుడా, జిల్లా గ్రంథాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి

**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**– కార్యకర్తల త్యాగాలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదు. సంక్షేమ పథకాలను గ్రామ, గ్రామానికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు**

**– జూన్ 2 నుంచి ఇందిరమ్మ బీమా పథకం అమలు**

**– మహిళల ఆర్థిక బలోపేతానికి వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం కొనసాగింపు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కష్టకాలంలో సైతం అండగా నిలిచిన కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబాలకు ఆదివారం నిర్వహించిన అభినందన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాయకులకు పదవులు వచ్చినప్పుడు కార్యకర్తలు చూపుతున్న ఆనందం పార్టీపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సమరానికి ముందే గ్రంథాలయ ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, జనగాం ప్రాంతాలు ఆ ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజలపై అత్యంత ప్రభావం చూపే సంస్థ గ్రంథాలయమని, అలాంటి సంస్థకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మహమ్మద్ ఖాదర్ బాబాకు అభినందనలు తెలిపారు. సుడా, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా పని చేయాలని సూచించిన ఆయన, ప్రజలకు సేవలు అందించేందుకు అవసరమైన సహకారం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు తప్పనిసరిగా అందిస్తారని అన్నారు. 2014 నుంచి 2023 వరకు రెండు పర్యాయాలు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వం ఎప్పటికీ నిర్లక్ష్యం చేయదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజల అభివృద్ధి కోసం సాధించు కున్నామని, గత పాలకులు ప్రజల అవసరాలను పక్కనపెట్టి రాష్ట్రాన్ని కుటుంబ ప్రయోజనాల కోసం వినియోగించారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాటం చేశారని, ఆ పోరాటం చేసిన ఒక్క కార్యకర్తను కూడా మర్చిపోమని అన్నారు. యువజన విభాగం, మహిళా కమిటీలు, మండల నాయకుల సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిప్యూటీ సీఎం, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో 55 రూపాయలు ఉన్న సన్న బియ్యాన్ని కోటి ఆరు లక్షల కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అందిస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడత ఇండ్ల మంజూరుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నా మని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మహిళలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి 550 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని, పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల్లో బ్రేక్ ఫాస్ట్, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టబోతున్నా మని తెలిపారు. జూన్ 2 నుంచి కోటి 15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని, 5 లక్షల బీమా సహాయం రక్షణ కవచంలా నిలుస్తుందని తెలిపారు. గ్రామ గ్రామానికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు అందిస్తామని, కార్యకర్తలు వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులకు నేడు సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవులు రావడం సంతోషకరమని అన్నారు. నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే రాష్ట్ర నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుందని చెప్పారు. పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు పదవి రావడం తనకు వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని, ఖమ్మం నగరంతో పాటు పరిసర మండలాల అభివృద్ధికి సుడా ద్వారా మరిన్ని నిధులు తీసుకురావాలని సూచించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. డిప్యూటీ సీఎం, మంత్రి, ఖమ్మం ఎంపీ, సుడా చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పంట అవశేషాలను కాల్చవద్దని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి

**: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.**
**మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.**
**సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే ఏర్పాట్లు చేయాలి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 24,నేటి శుభోదయ),పంట అవశేషాలను కాల్చకుండా ప్రతి గ్రామంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు .ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణాభివృద్ధిలో వాయు కాలుష్య నియంత్రణ అత్యంత కీలకమని, పంట అవశేషాలను పొలాల్లో కాల్చడం వాయు కాలుష్యానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా మారిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీనివల్ల కాలుష్యంతో పాటు పక్క పొలాలకు మంటలు వ్యాపించి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు పంట అవశేషాలను కాల్చవద్దని విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత కూడా ఎవరైనా పంట అవశేషాలను కాల్చేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే చివరి నాటికి ధాన్యం కొనుగోళ్లు వంద శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీలు, రవాణా వంటి సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వంద శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని అన్నారు . మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మహిళా సంక్షేమ వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, డి సి ఓ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, మెప్మా పీడీ రాజేష్, ఆర్టీసీ డిఎం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# 2026 ఎస్ఎస్సి విద్యార్థులకు వీరశైవ యువదళ్ ప్రతిభా పురస్కారాలు




వికారాబాద్ మే 24నేటి శుభోదయ:వికారాబాద్ పట్టణంలోని ముద్దమల్లప్ప తోటలో వీరశైవ యువదళ్ ఆధ్వర్యంలో 2026 ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వీరశైవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ముద్ద భక్తవత్సలం, ప్రముఖ అర్చకుడు మఠం శివకుమార్, శ్రీ జగజ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ సొసైటీ అధ్యక్షుడు బసవరాజ్ పటేల్, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద పటేల్, వీరశైవ సమాజం మాజీ అధ్యక్షుడు విజయ్ అప్ప, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్యూ న్యూస్ ప్రతినిధి జాక వెంకటేష్, వ్యాపారవేత్త గొల్లెన్ అమర్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వికారాబాద్ వీరశైవ సమాజం అధ్యక్షుడు వీరేశం, కార్యవర్గ సభ్యులతో కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి అభినందించారు. విద్యతోనే భవిష్యత్ నిర్మాణం సాధ్యమవుతుందని, విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అతిథులు సూచించారు. ఈ సందర్భంగా ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించిన వీరశైవ యువదళ్ అధ్యక్షుడు కోటిలింగం, కార్యవర్గ సభ్యులు సుధీర్ పటేల్, భాను చందర్, వసంత్, శివానందం, గుండుమల్ల కిషోర్, హరీష్, కార్తీక్, సంతోష్ తదితరులను వీరశైవ సమాజం పెద్దలు, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా కు సన్మానం చేసిన ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలోని ఎస్ ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖాదర్ బాబా కు అభినందన సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి పాల్గొని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌ను, ఖాదర్ బాబాను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, పట్టణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సుడా చైర్మన్‌గా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖాదర్ బాబా సేవలు



ప్రజలకు మరింత చేరువ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్న వాల్గోట్‌లో వైభవంగా పోచమ్మ బోనాల పండుగ



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి రాజేందర్ )సిరికొండ, మే 24: మండల పరిధిలోని చిన్న వాల్గోట్ గ్రామంలో ఆదివారం నాడు పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ వేడుకల్లో ఈ సారి కూడా గ్రామ ప్రజలంతా ఏకమై అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, మంగళహారతులు పాడుతూ, తలపై బోనాలను ఎత్తుకుని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా



తరలివచ్చారు. పోతురాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు, గులాబీ రంగు సిందూరాల ఆటల మధ్య ఊరేగింపు అత్యంత కోలాహలంగా సాగింది. అనంతరం గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారికి బోనాలను, ప్రత్యేక నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు కలిగి ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పండుగ సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు

# యూపీఎస్సీ పరీక్షలపై- కలెక్టర్ దృష్టి..!



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళీ ఆర్షం)నేటి శుభోదయ:మే 24; యుపిఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి నిర్వహించారు. హన్మకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి స్వయంగా సందర్శించి పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ములుగు రోడ్డులోని శ్రీ గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఎల్‌బీ కళాశాలతో పాటు బాలసముద్రంలోని నేషనల్ హై స్కూల్ (ఎస్సార్ ఎడ్యుకేషన్) వంటి ముఖ్య పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతి కేంద్రంలో పరీక్షల నిర్వహణ విధానం, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, వైద్య సేవలు, అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక సహాయక సిబ్బందిని నియమించి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. పరీక్షా ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన అధికారులను పోలీసు అధికారులను అభినందించారు

# సుడ చైర్మన్ కు కాంగ్రెస్ నాయకులు సన్మానం




ఏన్కూర్, నేటి శుభోదయ::ఖమ్మం సుడ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పూవ్వాళ దుర్గాప్రసాద్ కు ఏన్కూరు మండల కాంగ్రెస్ నాయకులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి ఆదివారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. తొలిత జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి దుర్గాప్రసాద్ భారీ ర్యాలీలో నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన అభినందన సభ కార్యక్రమం నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... పువ్వాళ దుర్గాప్రసాద్ జిల్లా అధ్యక్షుడిగా అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని కొనియాడారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు పార్టీ తరఫున సుడ చైర్మన్ పదవి ఇవ్వటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, సొసైటీ మాజీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సెక్రటరీలు కొప్పుల ప్రభావతిరెడ్డి, సామేలు, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నిమ్మల నాగేశ్వరరావు, నాయకులు భూక్యా లాలు నాయక్, వీరు నాయక్, గాలిబ్ సాహెబ్, పటాన్ మజీద్ ఖాన్, తాళ్లూరి నవీన్, మాలోతు నరసింహారావు, నన్నే ఖాన్, దళపతి భువనేశ్వర్ రాజు, ములకలపల్లి రవి, పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

జిల్లా కలెక్టర్ అంకిత్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 24,నేటి శుభోదయ), మే, 25 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఉదార స్వభావం కలిగిన వ్యక్తి అమరేందర్ రెడ్డి

**- ఈ రోజుల్లో కోట్ల విలువైన భూమిని దానం చేయడం. - ఇలాంటివారు కోట్ల మందిలో ఒకరు. - బిఆర్ఎస్ నాయకులు శివరాజు పాటిల్.**

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:ఈ రోజుల్లో కోట్ల విలువైన ఆస్తి రూపాయి ఆశించకుండా సమాజం కోసం చేయాలంటే ఎంతటి ఉదార స్వభావం ఉండాలి అని శివరాజ్ పాటిల్ కొనియాడారు. ఎంతటి ధన గుణం ఉన్న మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి గారినీ అభినందించి సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ఈ కాలంలో ఇంతటి విలువైన కోట్ల భూమిని దానం చేయడం ఇలాంటివారు ఉండడం కోట్లమందిలో ఒకరు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమోహన్ గౌడ్ రామ్ శెట్టి ఆత్మకూరు గ్రామ నాయకులు కల్పవూరి ప్రభు గంధ వీరన్న ఇందూరి రమేష్ గురు రాజ్ స్వామి కొండాపురం రమేష్ బొంగులూరి రాజు మెట్టు ప్రభు కుమ్మరి బసంతి గుండ్ల శివకుమార్ ఇందూరి రాజు తదితరులు పాల్గొన్నారుద

# అధికారంలో లేకపోయినా ప్రజాసేవే లక్ష్యం

**గోంగూర అబ్బురం కి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**
**లింగాల కమల్ రాజు, ఎమ్మెల్సీ తాతా మధు చొరవతో రూ.26 వేల సహాయనిధి చెక్కు పంపిణీ.ప్రజలకు అండగా నిలుస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు**



బోనకల్, మే 24:బోనకల్ గ్రామానికి చెందిన గోంగూర అబ్బురం కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.26 వేల చెక్కును బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. మదర్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు చొరవతో, ఎమ్మెల్సీ తాతా మధు సహకారంతో మంజూరైన ఈ చెక్కును బోనకల్ గ్రామం బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాకుండా ప్రస్తుతం అధికారంలో లేకపోయినా కూడా ప్రజలకు సేవ చేయడంలో ముందుంటోందన్నారు. సీఎం సహాయనిధి చెక్కులను ఇప్పటికీ అర్హులైన బాధితులకు అందించే అవకాశం కల్పిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. పేద మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వారికి సహాయం అందించడంలో పార్టీ ఇన్చార్జి లింగాల కమల రాజు, ఎమ్మెల్సీ తాతా మధు , రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర లు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తోందని కొండ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుండపనేని సుధాకర్ రావు, తేలూరి రమేష్, చిట్టూరి శ్రీనివాస ప్రసాద్, మరిదు శేషు, షేక్ మేరా సాహెబ్ , గంగుల పుల్లయ్య, ఒరుగు నరసింహారావు, మల్లెల వేలాద్రి, యార్లగడ్డ శ్రీను, బానోతు మురళి, నాగమణి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో గలం వినిపిస్తా.! వేం నరేందర్ రెడ్డి..



రాజ్యసభ సభ్యుడికి-ఘనసన్మానం.!! హనుమకొండ జిల్లా ప్రతినిధి(మౌళీ ఆర్షం)నేటి శుభోదయ( మే 24);హనుమకొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి ఆదివారం హనుమకొండ పట్టణంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన సభలో నూతనంగా నియమించబడిన రాజ్యసభ మెంబర్ వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమస్యలపై తన గళం వినిపిస్తానని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు న్యాయం చేకూరుస్తానని అన్నారు. హనమకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ వేడుకకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి హనుమకొండ డీసీసీ అధ్యక్షులు వరంగల్ కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. డి కన్వెన్షన్ సెంటర్ వద్దకు చేరుకున్న వేం నరేందర్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరిస్తూ పార్టీ నాయకులు ఆత్మీయంగా ఆహ్వానించారు. కార్యకర్తలు నినాదలతో సభ ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, స్టేషన్ ఘన్పూర్ ( ఎమ్మెల్సీ) కడియం శ్రీహరి పాల్గొన్నారు. వేం నరేందర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని నాయకులు ప్రశంసించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వేం నరేంద్ర రెడ్డి సేవలు పార్టీకి ముఖ్యమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన సమస్



# ప్రతిఘటన పోరాట ఆత్మ రక్షణ దళ సభ్యులు కా॥ సున్నం రాధ, కా॥ రేవుల సుధాకర్ 19 వ వర్ధంతి సభ విజయవంతం చేయండి

**: సి.సి.ఐ(యం-యల్) నూడెమోక్రసీ పార్టీ**

చింతూరు, నేటి శుభోదయ ::: సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాట ఆత్మ రక్షణ సభ్యులు సున్నం రాధ, రేవుల సుధాకర్ 19వ వర్ధంతి 27వ తేదీన జరగనున్నదని సభను జయప్రదం చేయాలని పోలవరం జిల్లా కార్యదర్శి కుంజా దూలన్న ఒక ప్రకటనలో తెలిపారు. తమ నాయకత్వంలో సాధించుకున్న పోడు, లంక భూములు కాపాడుకొనుటకు ఆదివాసీలు ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.కామ్రేడ్ సున్నం రాధ వీ.ఆర్. పురం మండలం గుల్లెవాడ తన స్వంత గ్రామం. కామ్రేడ్ రేవుల సుధాకర్ రెడ్డిది రంపచోడవరం మండలంలోని యార్లమామిడి ప్రతిఘటన పోరాట ఆత్మ రక్షణ దళాల నాయకత్వంలో ఆదివాసీలు పోరాటాలు వేసి సాధించుకున్న పోడు డి గ్రామం. సి.పి.ఐ.(యం.యల్) న్యూడెమాక్రసీ పార్టీ



భూములు తదితర విజయాల ప్రభావం కామ్రేడ్ రాధ, సుధాకర్లో పడింది. దీనితో వీరు ఇద్దరు చిన్న వయస్సులోనే సి.పి.ఐ. (యం.యల్.) న్యూడెమోక్రసీ పార్టీ ప్రతిఘటన పోరాటా ఆత్మ రక్షణ దళాల్లో సభ్యులుగా చేరార న్నారు . వీరు చదువు దళంలోనే నేర్చుకున్నారని . ప్రాధమిక స్థాయి నుండి పోరాట చరిత్ర పుస్తకాలు, నవలలు చదవటం వరకు పట్టుదలగా నేర్చుకున్నారన్నారు . పార్టీ క్రమ శిక్షణ పాటించేవారని పేర్కొన్నారు . ప్రజా పుద్యమ నిర్మాణ క్రమంలో 2007 సంవత్సరంలో వి.ఆర్.పురం మండలం గుల్లెట్వాడ అడవుల్లో యాంటి నక్సలైట్ స్క్వాడ్ పోలీసులు దళాన్ని చుట్టుముట్టి కామ్రేడ్ రాధ, సుధాకర్లను కాల్చి చంపారని . చిన్న వయస్సులో ఆదివాసీల హక్కుల కోసం పని వేస్తూ వీర మరణం చెందిన ఆదివాసీ బిడ్డలు కామ్రేడ్ రాధ, కామ్రేడ్ సుధాకర్కు విప్లవ జోహార్లర్పిద్దా మని వీరి ఆశయాన్ని ముందుకు తీసుకుపోదామని పేర్కొన్నారు.

**పోరాడి సాధించుకున్న భూములు కాపాడుకుందాం:**

1974వ సంవత్సరంలో ప్రస్తుత సి.పి.ఐ. (యం.యల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ చంద్రన్న, కామ్రేడ్ పి. టాన్యా నాయకత్వంలో మొదట 12 మంది దళసభ్యుల బ్యాచ్ తూర్పు గోదావరి, ఏజెన్సీ ప్రాంతానికి వచ్చారు. ఆ తరువాత మరి కొంతమంది వృత్తి విప్లవకారులు వచ్చారన్నారు . వీరు ఏజెన్సీలో సంఘ నిర్మాణానికి పునాది వేశారని . వీరు ఎన్నో అంతులేని అష్టకష్టాలు, ఇబ్బందులు పడుతూ ఆదివాసీ ప్రజలలో నీటిలో చేపలాగ కల్సి పోయారని తెలిపారు . ఎంతో ఓపికగా ఆదివాసీలకు విప్లవ రాజకీయాలు బోధించారు. గ్రామాలు తిరిగి ఆదివాసీలను ఐక్యం చేశారు. ఆదివాసీల అనైక్యత, అమాయకత్వాన్ని ఆసరా వేసుకుని ప్రభుత్వం, ఫారెస్టు అధికారులు చేస్తున్న దోపిడీ వివరించారన్నారు .1974 నాటికి ఇక్కడే ఆదివాసీల బ్రతుకులు చాలా ధారుణంగా ఉన్నాయని . పోడు భూములు నరుకుటకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు, ) తూర్పు గోదావరి జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే భయపడేవారు. పోడు సరక కుండా ప్రభుత్వం గ్రామాల చుట్టూ లైన్లు వేశారు. కాబట్టి అడవిలో పోడు నరికి తిండి గింజలు పండించుకొనే హక్కులు ఆనాడు ఆదివాసీలకు లేదని . అందువలన గత్యంతరం లేక కొండ మామిడి పండ్లు, మామిడి టెంక పప్పు, జీలుక చెక్క రోల్లో దంపి అంబలి కాచి త్రాగి కడుపు నింపుకొనే వారని .ఆవుల్ని, మేకల్ని అడవుల్లో మేపుకుంటే ప్రభుత్వానికి పన్ను కట్టాల్సి వుండేది. అంతేగాదు భూమి పన్ను, ఇంటి పన్ను, చెట్టు పన్ను ప్రభుత్వానికి చెల్లించవలసి వుండేది. ఫారెస్టు అధికారులు కూపుల్లో పని చేయించుకొని అతి తక్కువ కూలీ స్త్రీలకు రూ.2/-లు, పురుషులకు రూ.3/-లు చెల్లించేవారని . పెట్టి చాకిరి " ఆదివాసీలకు విద్యా, వైద్యం గృహ వసతి, త్రాగు నీరు, సాగు నీటి సౌకర్యాలు, గ్రామాలకు రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో లేదని . ఆ రోజుల్లో ఆదివాసీలను బెదిరించి, అదిరించి దోచుకొనే వారే తప్ప, వారికి అండిగా వుండి అభివృ ద్ధి వేసే నాధుడు ఎవరూ లేరని . ఆదివాసీల జీవన విధానం స్వయంగా చూసి అర్థం చేసుకున్న సిపిఐ(యం.యల్) పార్టీ వారి బ్రతుకుల్లో ఆదివాసీలకు కనీస అవసరాలు ఇల్లు, గుడ్డ, తిండి, వైద్యం, విద్యా సదుపాయాలు వుండాలనీ, ఆదివాసీ ప్రాంతాలు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో " సిపిఐ (యం.యల్) పార్టీ వుద్యమాలు నిర్మించిందన్నారు . పోడు



వ్యవసాయం గిరిజనుడి జన్మ హక్కు అని విస్తృతంగా కొండపోడు ఆదివాసీలతో సరీకించిందన్నారు .1979-1980 మధ్య ఏజెన్సీ ప్రాంతంలో రైతుకూలీ సంఘాలు స్థాపించడం జరిగింది. డైరెక్షన్తో ఆదివాసీలు ప్రభుత్వం వేసిన ఫారెస్టు లైను దాటి పోడు సరికి తిండి గిరిజనలు పండించుకున్నారని . పోడు పార్టీ ఇచ్చిన భూములు నరికే క్రమంలో కేసులు, అరెస్టులు ఆదివాసీలు ఎదుర్కొర న్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్ లోని ఆదివాసీలు 1980-1986 మధ్య కాలంలో సి.పి.ఐ. (యం.యల్) పార్టీ నాయకత్వంలో వందలాది ఎకరాల పోడు లంక భూములు నరికి పంటలు పండించుకొని ఆక్రమించి ప్రస్తుతం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.79 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించిన బూర్జువా పాలక వర్గాలు సాధించి పెట్టిన భూములు కావని . ఇవి కేవలం సి.పి.ఐ. (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆత్మ రక్షణ దళాలు నేర్పిన రాజకీయ చైతన్యంతో ఆదివాసీలు పోరాడి సాధించుకున్న పోడు భూములు. ఈ వాస్తవాలు ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాస్లు తెలుసుకోవలసిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు . పోరాడి సాధించుకున్న భూములు నేషనల్ పార్క్ పోతున్నాయి. అవి కాపాడుకోవలసిన బాధ్యత ఆదివాసీలపై వున్నదన్నారు .కేంద్రంలో మూడవసారి అధికారానికి వచ్చిన ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం సామ్రాజ్య వాద బడా కార్పోరేట్ కంపెనీల ప్రయోజనాలు కాపాడుతున్నది. 2026 జనవరి నెలలో మోడీ ప్రభుత్వం దేశంలోని అడవులు ప్రయవేటీకరణ చేసింది. బడా పెట్టుబడీదార్లు అంబానీ, అదాని కంపెనీల లాభాల కోసం మోడి శ్రమిస్తున్నాడని . దేశంలో ప్రజా పుద్యమాలను బెజెపి ప్రభుత్వం' అణిచి వేస్తున్నదని . ఆర్.ఎస్.ఎస్. ఎజెండా అమల్లో భాగంగా ఆపరేషన్ కగార్తో నక్సలైట్లను హత్య చేసిందని . ఆంధ్రప్రదేశ్ లో టిడిపి కూటమి ప్రభుత్వం మోడీ అడుగుజాడలో నడుస్తున్నదని . నేషనల్ పార్క్, అభయారాణ్యాలు ఏర్పాటు చేసి ఆదివాసీలను అడవుల నుండి, గ్రామాల నుండి గెంటి వేస్తున్నది. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేయాలని .ఆదివాసీలు పోరాటాల ద్వారా సాధించుకున్న విజయాలు ఈ తరం ఆదివాసీ యువతీ, యువకులకు చెప్పాలన్నారు . వారు ప్రస్తుతం తింటున్న తిండి, కట్టుకునే బట్ట, ఇల్లు, చదువులు, ఉద్యోగాలు, తదితర అన్ని ప్రతిఘటన పోరాటాల ఫలితంగా వచ్చినవని . ఈ ప్రతిఘటన పోరాటాల క్రమంలోనే కామ్రేడ్ శాంతిరాజు, కామ్రేడ్ నక్క రాఘవ్, కామ్రేడ్ పూసం వీర్రాజు, కామ్రేడ్ రామన్న, కామ్రేడ్ రమేషన్న, కామ్రేడ్ రాజారావు, కామ్రేడ్ రాధ, కామ్రేడ్ సుధాకర్, సీతపల్లి లారీ యాక్సిడెంటులో అమరులైన కామ్రేడ్స్ పార్వతి, కామ్రేడ్ మధు, కామ్రేడ్ కానెం శాంతి, కామ్రేడ్ స్వామి దొర, కామ్రేడ్ ఇల్ల బాలు తదితరులు అమరులయ్యారు. వీరే గాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామ స్థాయి పార్టీ సభ్యులు అనేక మంది ఆదివాసీల హక్కుల కోసం పోడు భూముల కోసం పోరాడుతూ మరణించారని . ఈ కామ్రేడ్స్ అందరికి విప్లవ జోహార్లు అర్పిద్దామని పేర్కొన్నారు.ఈ నెల 27.05.2026న బుధవారం యార్లమామిడి గ్రామంలో జరిగే కామ్రేడ్ రాధ, కామ్రేడ్ సుధాకర్ 19వ వర్ధంతి సభలో ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలనీ, ప్రజలు, ఉద్యోగ, వ్యాపారం వర్గాలు, హార్దికంగా, ఆర్థికంగా చందాలిచ్చి సహకారం చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నట్లు కుంజా. దూలన్న పేర్కొన్నారు..

# వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



వనపర్తి, మే 24: (నేటి శుభోదయ)వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పెద్దగూడెంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.కొనుగోలు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది, ఇంకా ఎంత ధాన్యం మిగిలి ఉంది అనే వివరాలను పరిశీలించారు. ఇంకా 11 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉందని కొనుగోలు కేంద్రం ఇంచార్జి బదులిచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ వర్షం కారణంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి వేగంగా కేటాయించిన మిల్లు లేదా గోడౌన్ కు తరలించాలని సూచించారు. ఆకస్మిక వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం విషయంలో నిబంధనల ప్రకారం రైతులకు నష్టం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పౌరసరఫరాల అధికారులు, రెవెన్యూ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చతిస్గడ్ సరిహద్దు అడవుల్లో భద్రతా దళాల భారీ చర్య

**కాంకేర్- నారాయణ్పూర్ సరిహద్దులో నక్సలైట్ ఆయుధాలు, పేలుడు పదార్థాల నిల్వల స్వాధీనం**

చింతూరు, నేటి శుభోదయ ::: భారతదేశంలో ఈ ఏడాది మార్చి 31 కి మావోయిస్టు రహితంగా దేశాన్ని తీర్చిదిద్దుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అనంతరం చతిస్గడ్ రాష్ట్రంలో అనేక లొంగుబాటు చర్యలు జరిగాయి. నిరంతర గాలింపు చర్యలతో మావోయిస్టు నెట్వర్క్లో ఆందోళన పెరిగింది. తాజాగా నారాయణ్పూర్. కాంకేర్, నారాయణ్పూర్ జిల్లాల సరిహద్దుల్లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సంయుక్త భద్రతా దళాలు ఒక భారీ డంపును కనుగొన్నాయి . జిల్లా పోలీసులు, డీఆర్జీ, బీఎస్ఎఫ్, బీడీఎస్ బృందం సంయుక్తంగా నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో, నక్సల్స్ వద్ద ఉన్న భారీ పరిమాణంలో డంప్ మెటీరియల్, ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు నెట్వర్క్పై కొనసాగుతున్న పోరాటంలో భద్రతా దళాల ఈ చర్యను ఒక ప్రధాన విజయంగా పరిగణిస్తున్నారు.

**అందిన సమాచారం**

ప్రకారం, కోయిలిబెడ, ఛోటేబెతియా పోలీస్ స్టేషన్ల పరిధిలోని దట్టమైన అడవులు, కొండ ప్రాంతాలలో భద్రతా దళాలు విస్తృత గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ఆపరేషన్లో భాగంగా అడవిలో దాచి ఉంచిన మావోయిస్టు సామగ్రిని భద్రత దళాలు స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న వస్తువులలో దేశీయంగా తయారు చేసిన బీజీఎల్ లాంచర్, 12-బోర్ రైఫిల్, బీజీఎల్ సెల్స్, ఎలక్ట్రిక్, నాన్-ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, గన్పౌడర్, కాటన్ బాంబులు, నక్సలైట్ యూనిఫాంలు, ఇతర పేలుడు పదార్థాలు ఉన్నాయి. భద్రతా దళాలు ఈ సామాగ్రి మొత్తాన్ని తమ అదుపులోకి తీసుకుని, నిబంధనల ప్రకారం తగిన చర్యలు ప్రారంభించాయి.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సంయుక్త ఆపరేషన్లో, భద్రతా దళాలు కఠిన పరిస్థితులు, దట్టమైన అడవుల గుండా అనేక కిలోమీటర్ల మేర



కాలినడన గాలించాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర ఒత్తిడిని కొనసాగించేందుకు ఈ గాలింపు చర్యలు కొనసాగుతాయని అధికారులు చెబుతున్నారు. అడవుల్లో నక్సలైట్లు ఆయుధాలు, మావోయిస్టు లు దాచి ఉంచిన పేలుడు పదార్థాలు, భారీ మొత్తంలో నగదు దాచిపెట్టిన ఇలాంటి అనేక రహస్య స్థావరాలు ఇప్పటికీ ఉన్నాయని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి.ఇటీవల నారాయణ్పూర్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో భద్రతను పర్యవేక్షించారు. సరిహద్దు ప్రాంతాలలో భద్రతా దళాలు కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నాయి. భద్రతా దళాల కంట పడకుండా ఉండేందుకు మావోయిస్టు సంస్థలు చాలాకాలంగా అడవులలోని రహస్య ప్రదేశాలలో డబ్బు, బంగారం, ఆయుధాలను దాచిపెడుతున్నాయని దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. భద్రతా దళాలు కొనసాగుతున్న గాలింపు చర్యలు నిఘా సమాచారం ద్వారా ఇప్పుడు అలాంటి అనేక రహస్య స్థావరాలు వెలుగులోకి వస్తున్నాయి.భద్రతా అధికారుల ప్రకారం, మావోయిస్టు నెట్వర్క్ బలహీనపడటంతో ఇప్పుడు వారి పాత నిల్వలు, రహస్య వనరులు బయటపడ్డాయి. భద్రతా కారణాల వల్ల గతంలో చేరుకోవడం కష్టంగా భావించిన ప్రాంతాలలో సైనికులు నిరంతరం ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు, రోడ్లు, శిబిరాలు, మెరుగైన భద్రతతో సైనికులు లోపలి ప్రాంతాలకు చేరుకుని నక్సలైట్ నెట్వర్క్ను బలహీనపరుస్తున్నారు. మావోయిస్టుల ఆయుధాలు, ఆర్థిక వనరులపై చర్యలు కొనసాగించడం వారి సంస్థాగత నిర్మాణాన్ని బలహీనపరుస్తుందని నిపుణులు భావిస్తున్నారు. పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా సంభావ్య పెద్ద సంఘటనలను కూడా నివారించవచ్చు. అదే సమయంలో, సరిహద్దు ప్రాంతాల్లో పెరిగిన భద్రతా కార్యకలాపాలు భద్రతపై స్థానిక గ్రామస్తుల విశ్వాసాన్ని బలపరుస్తున్నాయి.

**మావోయిస్టు**

ప్రభావిత ప్రాంతాల్లో సంయుక్త గాలింపు చర్యలు కొనసాగుతాయని కాంకేర్, నారాయణ్పూర్ పోలీసులు స్పష్టం చేశారు. అడవుల్లో దాగి ఉన్న నక్సలైట్ స్థావరాలను పూర్తిగా నిర్మూలించి, ఆ ప్రాంతంలో శాంతి, అభివృద్ధి వాతావరణాన్ని నెలకొల్పడమే భద్రతా దళాల లక్ష్యం. కొనసాగుతున్న ఆపరేషన్లను బట్టి, భద్రతా సంస్థలు మావోయిస్టు నెట్వర్క్లు, వనరులు, స్థావరాలపై వేగంగా పట్టు సాధిస్తున్నాయని తెలుస్తోంది.

# డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని హరీష్ రావుకు వినతి

**- అధికారులు మారుతున్నా తీరని సమస్యలు**

**- కార్యాలయాలకు వెళ్తే లబ్ధిదారులను మనుషులుగా కూడా చూడట్లేదు**

**- గజ్వేల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు**



గజ్వేల్ 24 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావుకు వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఆదివారం హరీష్ రావును కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్‌రావు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల సమస్యలపై సంబంధిత అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని మండిపడ్డారు. అధికారులు మారుతున్నా లబ్ధిదారుల సమస్యలు మాత్రం అక్కడే వేలాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తమ సమస్యలను అధికారులకు విన్నవించుకుందామని కార్యాలయాలకు వెళితే, అక్కడి సిబ్బంది లబ్ధిదారులను కనీసం మనుషుల లాగా కూడా చూడడం లేదని ధ్వజమెత్తారు. నివసించే ఇండ్ల మధ్యే స్మశాన వాటిక ఉండటం, చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోవడంతో లబ్ధిదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇంకా పూర్తిగా లబ్ధిదారులందరికీ అందజేయలేదు. అలాగే లబ్ధిదారులందరికీ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాల్సి ఉంది. నివాసాల మధ్య విద్యుత్ స్తంభాలు ఉన్నప్పటికీ వాటికి వీధిలైట్లు లేవు. రహదారి పొడవునా బట్టర్‌ఫ్లై లైట్లు అమర్చాల్సిన అవసరం ఉంది. ఈ రకమైన అనేక సమస్యలతో లబ్ధిదారులు నిత్యం సతమతమవుతున్నారని నర్సింగ్‌రావు వివరించారు. ప్రజాప్రతినిధిగా, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా హరీష్ రావు చొరవ తీసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి డబుల్ బెడ్రూమ్ కాలనీవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కమిటి అధ్యక్షులు దయాకర్, కమిటి సభ్యులు బిక్షపతి, శివ, రాజు, తాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

# మైలారంలో ఉపాధి కూలీలకు రాగిజావా పంపిణీ.



వర్గల్, మే 24 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మైలారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు శనివారం వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు రాగిజావా పంపిణీ చేశారు. గ్రామంలో ఉపాధి పనులు చేసుకుంటున్న సుమారు 100 మంది కూలీలకు ఈ రాగిజావాను అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కారోబర్ పోతగాళ్ల చిన్నస్వామి మాట్లాడుతూ తీవ్రమైన ఎండల దృష్ట్యా కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఉపాధి కూలీలు ఎండల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బాకీ శేఖర్, పోతగల్ల స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య, ఉపాధి హామీ కూలీలు మరియు మైలారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో మరో గుర్తుతెలియని వ్యక్తి మృతి..

**వడదెబ్బ అనుమానం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 24,( నేటి శుభోదయ), సారపాక ప్రధాన సెంటర్లో మరో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బతో మరణాలు పెరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, ప్రగతి బుక్ స్టాల్ ఎదురుగా ఉన్న శ్రీ కనకదుర్గ మ్యాచింగ్ సెంటర్ షాపు ముందు ఓ వ్యక్తి వాంతులు చేసుకొని మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. ఇదే ప్రాంతంలో శనివారం కూడా రక్తపు వాంతులు చేసుకొని భద్రాచలానికి చెందిన మరో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం.తీవ్ర ఎండల నేపథ్యంలో సారపాక, తాళ్లగొమ్మూరు పంచాయతీలు వెంటనే చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుని ఎక్కువగా మంచినీళ్లు తాగాలని సూచిస్తున్నారు. స్థానికులు, పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

# గంగను తేనా మీ సేవకు..

**లక్ష్మీదేవి లక్కీ చాన్స్.. సాధించిన శంకరుడు..**

**లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ భూసేకరణకు రూ. 587 కోట్ల కేటాయింపు..**

**ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..**

**షాద్ నగర్ రాజకీయాల్లో నయా చరిత్రను లిఖించిన "వీర్లపల్లి శంకర్"**

**తన పేరును సార్థకం చేసుకున్న శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 24

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్ళాడు..

లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను భుజాన వేసుకొని

ఎప్పటిలాగే మంత్రులను కలిశాడు..

అంతటితో ఆగక ముఖ్యమంత్రితో తరచూ కలుస్తూ భేటి అయ్యాడు..

మొత్తానికి అనుకున్నది సాధించాడు.. తన మదిలో ఉన్నది ప్రజల గుండెల్లో చిరకాల వాంఛగా నిలిచినది సాధించే విధంగా..

ఎంతోకాలంగా అన్నదాతలు ఎదురుచూస్తున్న "కేపీ లక్ష్మీదేవి పల్లి" రిజర్వాయర్ కు ఒక రూపాన్ని ఇచ్చాడు..

ఒక క్లారిటీ తెచ్చాడు..

తాను మాటల ఎమ్మెల్యేను కాదని..

చేతల ఎమ్మెల్యేను అని

మరోసారి నిరూపించాడు..

ఏదైతేనేం తొలివిడత రూ. 587 కోట్లతో లక్ష్మీదేవి పల్లి భూసేకరణ కార్యక్రమం ప్రారంభం కాబోతోంది..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ప్రకటన సాక్షిగా..

ఈ రిజర్వాయర్ రూపాన్ని సంతరించుకోబోతుంది..

దీనికి కారణం మన పట్టు వదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

మొత్తానికి శంకరుడు గంగను వదలబోతున్నాడు..

నియోజకవర్గంలో సాగు నీటి సమస్యకు పరిష్కారాన్ని ఇవ్వబోతున్నాడు..

గరళాన్ని మింగి గంగను వదిలాడు ఆనాటి శంకరుడు..


భారాన్ని భుజాల మీద మోస్తూ గంగను వదులుతున్నాడు ఈనాటి శంకరుడు..

వీర్లపల్లి అప్రతిహాత విజయ యాత్రకు ఇది ఒక మచ్చుతునక..

అన్నదాతల దృష్టిలో మూకుమ్మడిగా మెచ్చుతునక..శంకరన్నా.. హాట్సాఫ్

## పెద్దపల్లి--మంథని రైల్వే మార్గ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**. బొగ్గు రవాణా, యాత్రికుల సౌకర్యానికి పెద్దపల్లి--మంథని రైల్వే కీలకం**




మంథని, మే-24, నేటి శుభోదయ: పెద్దపల్లి--మంథని రైల్వే మార్గ నిర్మాణంపై రైల్వే యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని కొండేల మారుతి విమర్శించారు. ఈ మేరకు మంథనిలో పాత్రికేయులకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు. స్వర్గీయ పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలోనే పెద్దపల్లి--మంథని రైల్వే మార్గ నిర్మాణానికి సర్వే నిర్వహించారని, ఆచరణ దశకు చేరుకున్నప్పటికీ ప్రాజెక్టు ఎందుకో ముందుకు సాగలేదని పేర్కొన్నారు. మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలో నాలుగు ప్లాట్‌ఫాంలతో కూడిన రైల్వే స్టేషన్ నిర్మాణ అవసరాలను అప్పటి సర్వేలో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ప్రజల వినతులు, ప్రయాణ సౌకర్యాల దృష్ట్యా ఈ రైల్వే మార్గం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా బొగ్గు రవాణా విస్తరణ నేపథ్యంలో రామగుండం, మంథని ప్రాంత ఓపెన్‌కాస్టులు, తాడిచర్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు ప్రాంత బొగ్గు నిక్షేపాల రవాణా సులభతరం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. అలాగే మంథని, కాళేశ్వరం, మేడారం, భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ముంబై--నిజామాబాద్ మార్గాలకు అనుసంధానంగా ఈ రైల్వే లైన్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విశిష్ట ప్రాధాన్యత కలిగిన కొత్త రైల్వే మార్గ నిర్మాణ పనులను ప్రభుత్వం వేగవంతం చేయాలని, సంబంధిత ప్రధాన రైల్వే స్టేషన్ల నిర్మాణాలకు ఈ నెలలోనే శంకుస్థాపన చేయాలని కొండేల మారుతి డిమాండ్ చేశారు.

## డంపింగ్ యార్డ్ తొలగిస్తారా రాజీనామాలు చేయమంటారా

**పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ హెచ్చరిక.. దీనివల్ల యువకులకు పెళ్లిళ్లు కావడం లేదు.. పశువులు పాలు ఇవ్వడం లేదు.. మూడు మండలాలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించాలి: ఎర్రోళ్ల జగన్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 24: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మూడు మండలాల మధ్య ప్రమాదకరంగా మారి గ్రామీణులను తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్న కొత్తూరు మండలం సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే అక్కడి నుంచి తొలగించాలని సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు. సిద్దాపూర్ వద్ద డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ పలువురు సర్పంచులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు, కేశంపేట, మహేశ్వరం పరిధిలో 50వేల మంది ప్రజలు ఈ డంపింగ్ యార్డ్ కారణంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు కూడా అవస్థలు పడుతున్నారని, పశువులు పాలు ఇవ్వని పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా యువకులకు ఇక్కడి డంపింగ్ కాలుష్యం కారణంగా తల మీద జుట్టు ఊడిపోయి పిల్లనివ్వని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇక్కడి డంపింగ్ యార్డ్ లో తరచూ పొగ కారణంగా రోగాలు వస్తున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టించుకుని వెంటనే ఇక్కడి నుంచి డంపింగ్ యార్డ్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే చుట్టుముట్టు గ్రామాలే సర్పంచ్ లు అందరూ మూకుమ్మడిగా రాజీనామా చేస్తారని హెచ్చరించారు

## టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును కలిసిన తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిజిఓ) రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ను తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీకాంత్, కార్యదర్శి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఏలూరి శ్రీనివాసరావుతో భేటీ అయి, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై కూలంకషంగా చర్చించింది.ప్రధాన చర్చనీయాంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సర్వీస్ రూల్స్ అండ్ ప్రమోషన్లు, రాష్ట్ర వ్యాప్తంగా పబ్లిక్ హెల్త్ డాక్టర్లు తమ సర్వీస్ రూల్స్, ప్రమోషన్ల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను టీజీవో అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు. టీజీవోతో కలిసి సంయుక్త కార్యాచరణను డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిజిఓ) తో కలిసి నడవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. అఫిలియేషన్‌పై ప్రాథమిక చర్చ జరిగింది . తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్‌ను టీజీవోకు అనుబంధ సంఘంగా చేర్చి, కలిసి ప్రయాణించాలని ప్రాథమికంగా చర్చించారు. ఈ సంయుక్త కార్యాచరణను ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించాలని ప్రతినిధులు ఒక తీర్మానానికి వచ్చారు.

### - వైద్యుల సేవలను కొనియాడిన ఏలూరి శ్రీనివాసరావు

వైద్యుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అత్యంత ఓర్పుతో అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. డాక్టర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రమోషన్లు, సరైన సర్వీస్ రూల్స్ కల్పించేలా ప్రభుత్వంతో చర్చించి, సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీజీవో అధ్యక్షుడి హామీ పట్ల పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ తీవ్ర హర్షం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ రాంబాబు,డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, , డాక్టర్ రమేష్,డాక్టర్ రత్న మనోహర్, డాక్టర్ సాయి, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ స్రవంతి,డాక్టర్ నవ్య కాంత్,డాక్టర్ అవినాష్, డాక్టర్ అర్జున్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 24:షాద్‌నగర్, నియోజకవర్గ పరిధిలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి రైతుల సమస్యలను పరిశీలించారు.మార్కెట్ యార్డులో నిల్వ ఉంచిన ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన విష్ణువర్ధన్ రెడ్డి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే పంట నష్టానికి తగిన పరిహారం అందించి, రైతులను ఇబ్బందులకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ సెక్రటరీ తో విష్ణువర్ధన్ రెడ్డి గారు ఫోన్ లో మాట్లాడి రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన అన్నారు.రైతులకు నష్టం జరిగితే రైతుల పక్షాన బిజెపి పార్టీ అండగా ఉంటూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. దాన్యం తడవకుండా షెడ్ లు ఎందుకు ఏర్పాటు చేయలేదు అని సెక్రటరీ గారిని ఫోన్ లో నిలదీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఇస్నాతి శ్రీనివాస్, కౌన్సిలర్ ప్యాట అశోక్,వంశీకృష్ణ,చేగు సుధాకర్ అప్ప, సర్పంచ్ బోయ అశోక్, సర్పంచ్ మూడవత్ రాజు నాయక్,అత్తాపురం మహేందర్ రెడ్డి, క్యామ మహేష్,అనిల్ కుమార్ గౌడ్, కిట్టు యాదవ్,శ్రావణ్,అందెల సందీప్, ప్రశాంత్,నడికూడ రవి యాదవ్, గుండ్ల అశోక్, కృష్ణ , నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ లో ఇంత చక్కటి "పార్క్ ప్యాలెస్" అద్భుతం

**రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి "పార్కు ప్యాలెస్"ప్రారంభోత్సవం. హోటల్, పిల్లలకు గేమ్స్ తదితర సౌకర్యాలతో అదరగొట్టారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. మా పిల్లలతో కలిసి తప్పకుండా ఈ హోటల్ ను సందర్శిస్తాను అంటూ సంతోషం వ్యక్తం చేసిన మంత్రి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 24:హైదరాబాద్ తదితర పెద్ద ప్రాంతాలలో ఉండాల్సిన సౌకర్యాలతో ఉన్నటువంటి అతి పెద్ద హోటల్ వ్యవస్థను అన్ని సదుపాయాలతో సౌకర్యాలతో షాద్ నగర్ పట్టణంలో కూడా ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇలాంటి హోటల్స్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్క్ ప్యాలెస్ అత్యధిక హోటల్ అదేవిధంగా పిల్లలకు కావలసిన గేమ్స్, తదితర టీ ప్యాలెస్ బేకర్ సౌకర్యాలను మంత్రి వాకిటి శ్రీహరి అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అతిథి వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్క్ ప్యాలెస్ హోటల్ యాజమాన్యం హమీద్ షరీఫ్, అన్వర్ అహ్మద్, ఫైసల్ షరీఫ్,జైద్ అబ్దుల్లాలను వారు ప్రత్యేకంగా అభినందించారు. అరేబియన్ ఫుడ్, అదేవిధంగా అత్యంత ప్రాచీన ఆహారం, లభించేలా అతిపెద్ద సౌకర్యాలతో రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అదేవిధంగా పిల్లలకు పెద్ద ఎత్తున గేమ్స్ ప్రపంచాన్ని పరిచయం చేయడం అభినందనీయమని మంత్రి శ్రీహరి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. ఆర్థికంగా ఖర్చులకు వెలగడకుండా ప్రజలకు ఎంతో చక్కని సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎంతో పెద్ద గొప్ప హోటల్లో లభించే అన్ని సౌకర్యాలను ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమానికి తన అవమానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలంతోపాటు మనం కూడా మారాల్సిన అవసరం ఉంటుందని ప్రజలకు కావలసిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంత పెద్ద వ్యవస్థను ఏర్పాటు చేయడం మన ప్రాంతంలో గొప్ప విషయం అని యజమాన్యాన్ని అభినందించారు. తప్పకుండా ఈ హోటల్ ను తమ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శిస్తానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే శంకర్ సైతం తన కుటుంబ సభ్యులతో వస్తానని చెప్పారు. అయితే బిల్ తీసుకుంటానే వస్తాను అంటూ మంత్రి వాకిటి శ్రీహరి నవ్వులు పూయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, సీనియర్ నేతలు అగనూరు విశ్వం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, కేకే కృష్ణ, వీర్లపల్లి సాజిద్, అన్వర్, మీడియా బృందం తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలులో అగ్రగామిగా నిజామాబాద్ జిల్లా

**జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన. మంత్రులు,సీ.ఎస్. రికార్డు స్థాయిలో 6.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ. 96 శాతం మేరకు పూర్తయిన ధాన్యం కొనుగోళ్లు**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ :వరి ధాన్యం కొనుగోలులో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలువడం పట్ల మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,ఇతర ఉన్నతాధికారులు జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు,పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్ తదితరులు అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరి ధాన్యం సేకరణ,జొన్న,మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష జరిపారు.నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 96శాతం మేర 6.62 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ పూర్తి చేయడం పట్ల కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు సంబంధిత అధికారులను అభినందించారు.వేసవి తీవ్రత,హమాలీల కొరత వంటి అనేక ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ,లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు జరపడం అభినందనీయం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.యాసంగి --2026 సీజన్ కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరపాల్సి ఉండగా,ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్ళు పూర్తయ్యాయని వివరించారు.ఇందులో ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని గణాంకాలు వెల్లడించారు.ఇతర జిల్లాలలో కూడా ధాన్యం సేకరణను వేగవంతం చేసి,ఈ నెలాఖరు నాటికి అన్ని చోట్ల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.గడిచిన మూడు సీజన్ ల నుండి స్వతంత్ర భారత దేశంలోనే ప్రభుత్వ పరంగా రైతుల నుండి అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ అగ్రభాగాన నిలుస్తోందని గుర్తు చేశారు.దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో యాసంగిలో 8575 కొనుగోలు కేంద్రాలను నెలకొల్పి పెద్ద ఎత్తున ధాన్యం సేకరిస్తున్నామని వివరించారు.సేకరించిన వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి రైతుల ఖాతాలలో రూ.45 వేల కోట్లకు పైగా డబ్బులు జమ చేశామని అన్నారు.ధాన్యం సేకరణ తుది దశకు చేరిన దృష్ట్యా,ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ రైతుల నుండి మిగిలిన ధాన్యం నిల్వలను సైతం వేగంగా కొనుగోళ్ళు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్లకు సూచించారు.అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.ఒకవేళ వర్షాలకు ధాన్యం తడిసినా,దానిని ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,ఈ మేరకు రైతులకు భరోసా కల్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ సూచించారు.క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే,నేరుగా తమ దృష్టికి తేవాలని అన్నారు.తాలు,తరుగు పేరిట ఎక్కడైనా మిల్లర్లు,ట్రేడర్లు రైతులకు నష్టం చేకూర్చేలా వ్యవహరిస్తే,అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు.మరో వారం రోజుల పాటు అప్రమత్తంగా వ్యవహరిస్తూ పంట కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ....వరి పంట కోసిన అనంతరం కొంతమంది రైతులు వరి కోయ్యలకు నిప్పు పెడుతున్నారని,ఇది పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు భూసారం దెబ్బతింటుందని,ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతోందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని వరి కోయ్యలకు నిప్పు పెట్టకుండా రైతులకు గ్రామగ్రామాన విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం మంత్రి సీతక్క,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్,చిత్రా రామచంద్రన్,దివ్య దేవరాజన్ తదితరులు ఈ నెల 25 నుంచి ప్రజాపాలన



-- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించే మహిళా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు,సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

రోజువారీగా చేపట్టాల్సి ఉన్న కార్యక్రమాలను తెలియజేస్తూ,మహిళా సంక్షేమ వారోత్సవాలను నిర్దేశిత షెడ్యూల్ మేరకు నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,భుజంగరావు,జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,డీసీఓ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి,మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి,డీడబ్ల్యూఓ పద్మ,సీ.పీ.ఓ రతన్,ఎ.పీ.డీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్,రాష్ట్ర కల్లుగీత కార్మిక చైర్మన్ శేఖర్ గౌడ్,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ....ఈరోజు మా ప్రియతమ నాయకులు నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు ఉదయం నుండి కంటేశ్వర్ శివాలయంలో,శంభుని గుడి శివాలయంలో,కోటగల్లి లోని మార్కండేయ ఆలయంలో,సిఎస్ఐ చర్చ్ లో మహేష్ కుమార్ గౌడ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని,ఆయన 60వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు కేక్ కట్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కి నగేష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.1987లో మహేష్ కుమార్ గౌడ్ కరాటే మాస్టర్ గా ఉన్న సమయంలో ఆయనకు రాజకీయాల పైన ఆసక్తి లేదని,కరాటేలో రాష్ట్రస్థాయిలో ఎదగాలని ఆయన కోరుకునే వారని,అప్పుడు ఉన్న మా గురువు డి.శ్రీనివాస్ మహేష్ కుమార్ గౌడ్ కు యువకులలో ఉన్న క్రేజ్ ను చూసి కాంగ్రెస్ పార్టీలో ఉంటే పార్టీకి,నాకు బలం పెరుగుతుందని ఆలోచనతో కాంగ్రెస్ పార్టీకి తీసుకురావడం జరిగిందని,మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ సేవలు అందిస్తూ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా,రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడిగా అంచలంచలుగా ఎదుగుతూ అందరి మన్ననలు పొందిన నాయకుడు అని,రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఆయనకు ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా గాంధీభవన్ బాధ్యతను పూర్తిగా కార్యనిర్వాహక అధ్యక్షుడైన మహేష్ కుమార్ గౌడ్ కి అప్పగించడం జరిగిందని,పార్టీలో జరిగే ప్రతి కార్యక్రమం ప్రతి కమిటీ నియామకం మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోనే జరిగిందని,రేవంత్ రెడ్డి ఇచ్చిన బాధ్యతను మహేష్ కుమార్ గౌడ్ ఎల్లవేళల పార్టీకి అండగా ఉంటూ అందరికీ సేవలు అందిస్తూ,అందరిని కలిసిన వ్యక్తి అని ఆయన అన్నారు.ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కావడం జిల్లా అందరి అదృష్టమని నగేష్ రెడ్డి అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్తలందరినీ కలుస్తూ,అన్ని జిల్లాలకు పర్యటనకు వెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు.కానీ దురదృష్టకర విషయం గత రెండు రోజుల క్రితం ఒక న్యూస్ ఛానల్ మహేష్ కుమార్ గౌడ్ పై దుష్ప్రచారం చేయడం జరిగిందని,గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా నేను రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ మళ్ళీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేస్తామని గొప్పగా చెప్పడం జరిగిందని,కానీ న్యూస్ ఛానల్ దుష్ప్రచారం చేయడం సరైనది కాదు,అని మహేష్ కుమార్ గౌడ్ అందరిని కలుపుకొని బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు వెళ్లే వ్యక్తి అని,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ ఎల్లప్పుడూ మహేష్ కుమార్ గౌడ్ కి అండగా ఉంటారని,పార్టీ రాష్ట్ర అధ్యక్షునిఘా మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతానికి ముందుకు వెళ్తామన్నారు.రాబోయే కాలంలో మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని,ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటూ మరొకసారి మహేష్ కుమార్ గౌడ్ కి నగేష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని,కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేసే విధంగా కష్టపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణ,డిసిసి కోశాధికారి భక్తవస్తలం,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,ఏఐసిసి కో ఆర్డినేటర్ గన్ రాజ్,డిసిసి ఉపాధ్యక్షులు కౌడపు శరత్ కుమార్,గాదరి గోపి,రత్నాకర్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ గౌడ్,కాంజర్ రవి,గోపాల్ నగేష్,మాజీ మేయర్ ఆకుల సుజాత,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,గడుగు రోహిత్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజా నరేందర్ గౌడ్,జిల్లా ఎస్టీ అధ్యక్షులు యాదగిరి,నగర డిసిసి కోశాధికారి శివ,కార్పొరేటర్లు మనోహర్,ప్రవీణ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు కుద్దుస్,నగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,నగర ఎస్సీ మాజీ అధ్యక్షులు వినయ్, యూత్ కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్,డిసిసి కార్యదర్శి ముల్గురి గణేష్, నరేంద్ర సింగ్, మోయిన్, గోపి, పోలా ఉష,స్వప్న, అపర్ణ,విజయరాణి, భాస్కర్, గోవర్ధన్, మధు తదితరులు పాల్గొన్నారూ.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


## స్థలాలు పోయిన ఉద్యోగాలు వస్తాయన్న ధీమాతో వారి నిర్ణయానికి అడ్డు చెప్పలేదు

**ఏకో టౌన్షిప్ పేరుతో చెత్త డంపు యార్డు కోసం అప్పగిస్తే చూస్తూ ఊరుకోం**

**బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 24:స్థలాలు పోయిన ఉద్యోగాలు వస్తే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని ధీమాతో వారి నిర్ణయానికి అడ్డు చెప్పలేదు అని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆ భూములను పరిశ్రమల స్థాపనకు కాకుండా ఏకో టౌన్షిప్ పేరుతో చెత్త డంపు యార్డు కోసం అప్పగిస్తే చూస్తూ ఊరుకోబోమని సిద్ధాపూర్ గ్రామ ప్రజలతోపాటు పరిసర గ్రామాలైన ఏనుగుమడుగు తండా,కొడిచెర్ల తండా,ఎస్బి పల్లి,కొడిచర్ల,పెంజర్ల ఇనుముల్నర్వ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామ శివారులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం ఏర్పాటు చేసిన సుమారు 330 ఎకరాల టీజీఐఐసీ స్థలాన్ని ఏకో టౌన్షిప్ కోసం కేటాయించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని చెప్పారు.

## పేద విద్యార్థులకు అండగా ఉంటా

**వైశ్యులు కేవలం లక్ష్మీ పుత్రులే కాదు.. సరస్వతీపుత్రులని నిరూపించారు..**

**ప్రతిభా పురస్కార కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:పేద విద్యార్థులకు తమ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని లక్ష్మీ కళ్యాణం మండపంలో పదో తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....వైశ్యులు అంటే లక్ష్మీ పుత్రులే కాదని సరస్వతీ పుత్రులు కూడా ఉంటారని తెలిపారు.పదో తరగతి,ఇంటర్మీడియట్ లలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.మున్ముందు మరిన్ని విజయాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు.ధన్పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇప్పటికే అనేకమంది పేద విద్యార్థులకు విద్యను అందజేస్తున్నామన్నారు.ప్రస్తుతం ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి కూడా భవిష్యత్తులో తన సహకారం ఉంటుందన్నారు.ఇలాంటి ప్రోత్సాహకాల వల్ల విద్యార్థులు మరింత ఉత్తమంగా రాణించే అవకాశం ఉంటుందన్నారు.జీవితంలో ఏదైనా దోచుకునే అవకాశం ఉంటుంది కానీ.. విద్యను ఎవరూ దోచుకోలేరన్నారు.అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ,జిల్లా అధ్యక్షుడు పోల విఠల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## పి ఎ సి చైర్మన్ గాంధీ చే శుభం బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవం



కొండాపూర్ నేటి శుభోదయ ..:శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బి బ్లాక్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శుభం బ్యాంకెట్ హాల్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన చైర్మన్ ఆరెకపూడి గాంధీ. యాజమాన్యం గాంధీ నీ శాలువా తో సత్కరించి పూల బోకెను అందించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ శుభం బ్యాంకెట్ హాల్ వినియోగదారుల మన్ననలు పొంది యాజమాన్యం కి మంచి పేరుతో పాటు లాభాలు ఆర్జించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశాల్, సుప్రజ ప్రవీణ్, చాంద్ పాషా, భగవాన్, ఎం.వి రావు కొండాపూర్ కాలని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ లో మైన్ డైమండ్ షోను ప్రదర్శించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.

**ముఖ్య అతిథిగా సింగర్ జాహ్నవి ఎర్రం.**




శేరిలింగంపల్లి నేటి శుభోదయ: శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో మైన్ డైమండ్స్ షో ని ప్రారంభించింది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ.ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిథులుగా సింగర్ జాహ్నవి, వినియోగదారులు,శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు,లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 24 మే నుండి 31 మే,2026 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ.నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హెచ్ యు ఐ డి) బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన(ఐ జి ఐ), (జి ఐ ఏ)ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.




## ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ను కలిసిన చిర్ర రవీందర్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:శేరిలింగంపల్లి నియోజకవర్గం మెంబర్షిప్ ఇంచార్జిగా నియమితులైన శంబిపూర్ రాజు ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యమకారుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి, ప్రతి డివిజన్లో బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో కలిసి పనిచేయాలని చర్చించారు. ఉద్యమ కాలం నుండి పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత గుర్తింపు రావాలని, పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బి ఆర్ ఎస్ పార్టీ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజలకు చేరవేయాలని అభిప్రాయపడ్డారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తల భాగస్వామ్యం వంటి పలు అంశాలపై సానుకూలంగా చర్చించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్తో పాటు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మిద్దెల మల్లారెడ్డి, గణేష్ రెడ్డి, బాబూమోహన్ మల్లేష్, యువ నాయకులు మాజిద్, సంతోష్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## "పర్యావరణాన్ని కాపాడుదాం -- స్టీల్ ప్లేట్లు వాడుదాం"

**అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎర్రం లింగం**

**నందిపేట్లో స్టీల్ బ్యాంక్ ప్రారంభం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ :నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్,గ్రామ సర్పంచ్ ఎర్రం సిలిండర్ లింగం ఆధ్వర్యంలో గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని మానేయాలని అవగాహన కల్పించే ఉద్దేశంతో "స్టీల్ బ్యాంక్"ను ప్రారంభించారు.సుమారు ఐదు వేల స్టీల్ ప్లేట్లు,గ్లాసులతో ఈ స్టీల్ బ్యాంక్ను ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలు తమ శుభకార్యాలకు వీటిని తీసుకెళ్లి వినియోగించిన అనంతరం తిరిగి అప్పగించే విధంగా ఏర్పాట్లు చేశారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందని,క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా కారణమవుతుందని అవగాహన కల్పించారు.ప్రజలు ప్లాస్టిక్కు బదులుగా స్టీల్ వస్తువులు వినియోగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రామచందర్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ మజరుద్దీన్,మాజీ ఎంపీటీసీ అహ్మద్ ఖాన్,సీనియర్ నాయకులు గుండప్ప శంకర్, నసీర్, అక్బర్, తమ్మల దేవేందర్, దినేష్, ప్లాట్ల శ్రీనివాస్,చింత శ్రీనివాస్,కంటం చిన్నయ్య, ఆధ్వాల లక్ష్మి, నాగ మల్లయ్య మాజీ ఎంపీటీసీ, దేవత లింగం,గ్రామ ప్రజలు, యువకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా డాక్టర్ గడ్డం శ్రీనివాస్

**పెద్దమారుర్ గ్రామంలో ఘన సన్మానం**



చిన్నంబావి, మే 24 :(నేటి శుభోదయం)తెలంగాణ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా నియమితులైన వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్కు తన స్వగ్రామంలో ఘన సన్మానం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా పెద్దమారుర్ గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామ ప్రజలు,అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. మాస్ మీడియా ఆఫీసర్ డాక్టర్ గడ్డం తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ లక్ష్మయ్య, మూలే రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా డాక్టర్ గడ్డం శ్రీనివాస్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం నాయకులు, గ్రామ పెద్దలు వారికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ గడ్డం తిరుపతి రావు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం గ్రామానికే గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే కేతపాగ లక్ష్మయ్య మాట్లాడుతూ యువతకు డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఆదర్శమని, ఉద్యమాల ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ఈ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు.డాక్టర్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం చివరి వరకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానన్నారు. స్వగ్రామ ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని భావోద్వేగంగా పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ చైర్మన్గా, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడిగా పనిచేసిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ప్రస్తుతం టీపీసీసీ ఎస్సీ విభాగం కన్వీనర్గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జాతీయ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఈ నియామకాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కండక్టర్ శ్రీహరి, బిజ్జ చంద్రశేఖర్, గడ్డం గణేష్, గడ్డం కృష్ణయ్య, గడ్డం గంగరాజు గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**-పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**



వరంగల్ ప్రతినిధి : మే 24 (నేటి శుభోదయ) తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం వరంగల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. అలాగే భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రజాసేవలో వారి ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆయురారోగ్యాలు, ఆనందం, కీర్తి మరింతగా పెరగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ జీవితం ప్రతి ఒక్క కార్యకర్తకి ఆదర్శనీయమని తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో వారి కృషి అనన్య సామాన్యమైనదన్నారు.ఒక బీసీ బిడ్డగా పిసిసి అధ్యక్షునిగా రాణిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల పక్షాన అందరికీ సమన్యాయం జరగాలని నిరంతరం తపించే వ్యక్తి మహేష్ కుమార్ గౌడ్ అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

## నందిపేట్లో హృదయ విదారక ఘటన

**పుట్టిన వెంటనే ఆడ శిశువును పొదల్లో వదిలేసిన గుర్తుతెలియని వ్యక్తులు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది.అప్పుడే పుట్టిన ఓ ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ శివారులోని చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లడం స్థానికులను కలచివేసింది.ఉదయం సమయంలో ఆ ప్రాంతం గుండా వెళ్తున్న ఓ యువకుడు శిశువు ఏడుపు వినిపించడంతో అనుమానం వచ్చి అక్కడికి వెళ్లి చూడగా,పొదల్లో పడి ఉన్న నవజాత పసిపాప కనిపించింది.దీంతో వెంటనే స్పందించిన యువకుడు పసిపాపను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాడు.వైద్యులు శిశువుకు అత్యవసర చికిత్స అందించినప్పటికీ అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో పాప మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది.పుట్టిన వెంటనే కన్నబిడ్డను ఇలా వదిలేసి వెళ్లడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు.శిశువును అక్కడ వదిలేసి వెళ్లిన వారు ఎవరు,ఏ పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందనే కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమంలో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం నిర్వహణ

**భారీగా తరలివచ్చిన ప్రజలు.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:నందిపేట్ మండలం పలుగుట్ట కేదారేశ్వర ఆశ్రమం వద్ద ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరానికి ఈ నెల కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.పరిసర గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చారు.ఉదయం నుంచే ఆశ్రమం వద్ద రోగులతో రద్దీ నెలకొంది.శిబిరంలో పాల్గొన్న వైద్యులు ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి,చూపు సమస్యలు,మోతేబిందు వంటి వ్యాధులను గుర్తించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు,శస్త్రచికిత్స అవసరమైన రోగులను ప్రత్యేకంగా ఎంపిక చేశారు.ఎంపికైన రోగులను నిర్వాహకులు ఉచితంగా హైదరాబాద్కు తరలించి,అక్కడ నిపుణులైన వైద్యులతో కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా శస్త్రచికిత్స అనంతరం అవసరమైన లెన్సులను కూడా పూర్తిగా ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు.పేద,వృద్ధులకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని స్థానికులు తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని ఆశ్రమ నిర్వాహకులు వెల్లడించారు.




## ధూప దీప నైవేద్య పథకంలోకి నూతన ఆలయాలు

**మంత్రి శ్రీధర్ బాబు, సర్పంచ్ చిందం మహేష్లకు ప్రత్యేక కృతజ్ఞతలు**



మంథని/రామగిరి,మే-24,నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో, స్థానిక సర్పంచ్ చిందం మహేష్ ప్రత్యేక కృషితో రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు దేవాలయాలు ధూప దీప నైవేద్య పథకానికి ఎంపికయ్యాయి. గ్రామ పరిధిలోని వకీల్ పల్లి ఫ్లాట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం మరియు పన్నూర్ శ్రీ శివశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాలను ఈ పథకంలో చేర్చడం పట్ల అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకు మరియు సర్పంచ్ చిందం మహేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పథకం అమలులో భాగంగా ఎండోమెంట్ శాఖ ప్రత్యేక అధికారి రాజబాబు ఆదివారం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆలయాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఆలయాలలో ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, ఆలయాల స్థితిగతులు, అర్చకుల వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య పథకం జిల్లా అధ్యక్షులు తిరునహరి శ్రీనివాసాచార్యులు , జిల్లా ఉపాధ్యక్షులు కోటగడ్డల శివచందర్ శర్మ, మండల అధ్యక్షులు సంతోష్ శర్మ , ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్**

**-మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**-బిఆర్ఎస్ యువ నాయకుడు వాన రాసి వెంకటేష్**




నేటిశుభోదయ: తలకొండపల్లితలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్రాయపల్లి గ్రామంలో ఇటీవల కరెంటు షాకుకు గురైన మరణించిన నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ నరేష్ కుటుంబానికి 4000 రూపాయలు కిరాణం సామాను, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 3000రూపాయలు మరియు వెల్జాల్ గ్రామ సర్పంచ్ వారణాసి రాములమ్మ కుమారుడు వానరాసి వెంకటేష్ 50 కేజీల బియ్యం పదో వార్డ్ నెంబరు మస్కా లక్ష్మీదేవి వెంకటయ్య వెయ్యి రూపాయలు మాజీ జెడ్పి కోఆప్షన్ ముజఫర్ రైమాన్ ఉప సర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్ మాజీ సర్పంచి బాలకిష్టయ్య రాసులపల్లి జంగయ్య రా సులపల్లి రాజు వడ్ల రవికుమార్ నీరడి జగన్ పాల్గొన్నారు. పరిష్కరిస్తూ ప్రజల పక్షాన అందరికీ సమన్యాయం జరగాలని నిరంతరం తపించే వ్యక్తి మహేష్ కుమార్ గౌడ్ అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని మంత్రి సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు...

## మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాల నిర్వహణ

**నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా నిజామాబాద్ డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆదేశాల మేరకు నిజామాబాద్ 60వ డివిజన్లో వివిధ సేవా కార్యక్రమాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బొబ్బిలి రామకృష్ణ హాజరయ్యారు.నిజామాబాద్ నగరంలోని 60 డివిజన్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు,వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు,అర్చనాలు,అభిషేకాలు,రక్తదాన శిబిరాలు,చర్చిలలో ప్రార్థనలు,అన్నదాన కార్యక్రమాలు,పండ్ల పంపిణీ కార్యక్రమాలు,నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాలు,రాగి జావా పంపిణీ కార్యక్రమం,ఫుడ్ పాకెట్స్,వాటర్ బాటిల్స్ పంపిణీ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి నిజామాబాద్ నగర కాంగ్రెస్ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారని,మహేష్ కుమార్ గౌడ్ రాబోయే రోజుల్లో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని,దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ కు 15 లక్షల ఇన్సూరెన్స్




మంథని, మే-24,నేటి శుభోదయ:మంథని మండలం గుంజపడగు గ్రామంలో మల్టీపర్పస్ వర్కర్స్ కు 15 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ మంథని మండల అభివృద్ధి అధికారి శ్రీజా రెడ్డి ఆధ్వర్యంలో చేయించినట్లు గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మాట్లాడుతూ గుంజపడుగు గ్రామంలో 8 మంది కార్మికులు ఉన్నారని వీరు చేస్తున్న సేవలు మర్చిపోలేనిమన్నారు. అలాగే గుంజపడుగు గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న ఎంపీడీవో శ్రీజా రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షబ్బీర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య బానేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు మర్చిపోలేనివని కొనియాడారు. 15 లక్షలు ఇన్సూరెన్స్ పాలసీ పొందిన వారిలో అయిలి రవి, చెవుల శ్రీనివాస్, కంటే గణేష్, చింతం మొండయ్య, దహగం శ్రీనివాస్, ప్రకాష్,రాజేష్, మల్లేష్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## డొంకేశ్వర్ లో మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తెలంగాణ



ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిసెరం భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొని మహేష్ కుమార్ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందల్వాయిలో ఘనంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ ఇందల్వాయి: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 60వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.స్థానిక సర్పంచ్ లోకాని గంగామణిగంగారాం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఒకచోటికి చేరి కేక్ కట్ చేశారు.అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.?ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ మాట్లాడుతూ....విద్యార్థి దశ(ఎన్ ఎస్ యు ఐ)నుంచే నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి,నేడు రాష్ట్ర స్థాయి అత్యున్నత పదవిని అధిష్టించిన మన నిజామాబాద్ జిల్లా ముద్దుబిడ్డ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం పార్టీకి ఎంతో బలం చేకూరుస్తోందని కొనియాడారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈర్ల సాయేందర్,గట్టు కడారి,ఎరుకల ప్రసాద్,శ్రీనివాస్,చుక్కపురం ప్రకాష్,భాస్కర్,సంగేమ్ సాయిలు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి


**డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి.గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు.మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖనిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ ,మే -24, నేటిశుభోదయ :పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు.100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా మేనేజర్ శ్రీకాంత్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

**-జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.-ఈనెల 25 నుండి 30 వరకు మహిళ వారోత్సవాలు నిర్వహించాలి.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 24:ఈ నెల 25 నుండి 30 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పోషకాహారం, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, థీమ్ నోడల్ అధికారులు, తహసిల్దార్ లు , ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారత, అంగన్‌వాడీ సేవల బలోపేతం, మహిళల భద్రత, బాలికల అభివృద్ధి, వృద్ధ మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

25 మే 2026:గ్రామ, మండల స్థాయిలో మహిళా సంఘాల కోసం నిర్మించనున్న ఐ ఎం ఎస్ భవనాలకు భూమిపూజలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అదే రోజు పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభోత్సవాలు, కొత్త భవనాలకు శంకుస్థాపనలు చేపట్టాలని సూచించారు. స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలతో ప్రదర్శనలు, వంటల పోటీలు నిర్వహించి పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

26 మే 2026:మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు కల్పించే లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు "బాల్య వివాహ రహిత తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా "బాల్య వివాహం -- బతుకు ఆగం" నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక ప్రచారం, హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098 ప్రచారం, గ్రామ పంచాయతీ తీర్మానాల ప్రదర్శన చేపట్టాలని ఆదేశించారు.

27 మే 2026:మహిళా సంఘాల ఆదాయ వనరుల పెంపు కోసం సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. మండల సమాఖ్యలు, ఏరియా లెవల్ ఫెడరేషన్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించి వివిధ పథకాల పురోగతిని సమీక్షించాలని సూచించారు. అలాగే ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రతకు సంబంధించిన పి ఓ ఎస్ హెచ్ చట్టంపై అవగాహన సదస్సులు, అంతర్గత కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు, షీ బాక్స్ పోర్టల్‌పై అవగాహన కల్పించాలని తెలిపారు.

29 మే 2026:మహిళా సంఘాలకు రుణమేళాలు, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు, పౌల్ట్రీ యూనిట్లు, వ్యవసాయ మరియు స్వయం ఉపాధి పథకాల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు.

మిగిలిన అర్హ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, బాలికలను సంఘాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వృద్ధ మహిళా సంఘాలతో పరస్పర సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

30 మే 2026:ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యత సాధించిన మహిళలను సన్మానించనున్నారు. స్నేహ బాలికల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. "అమ్మ మాట -- అంగన్‌వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా పిల్లల నమోదు, యూనిఫామ్‌ల పంపిణీ, విద్యారంభ ధృవపత్రాల జారీ, అంగన్‌వాడీ కేంద్రాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల సిబ్బంది అన్ని కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం గా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి, పిడి డిఆర్డిఏ శ్రీలత, పిడి మెప్మా వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు, థీమ్ నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యభిచార గృహాలపై చీతా ఫోర్స్ దాడి

**: పోలీస్ కమీషనర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు నగరంలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక్ నగర్,తెలంగాణ పార్క్ పక్కన గల ఓ ఇంటిలో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా మెరుపు దాడి నిర్వహించారు.పోలీసులు ఇంటిని పూర్తిగా తనిఖీ చేయగా అక్కడ వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.దాడి సందర్భంగా అక్కడి నుండి మొత్తం 7 మొబైల్ ఫోన్లు,ముగ్గురు విటులు,ఐదుగురు విటురాళ్లు,రూ.4,870 నగదు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం పట్టుబడిన వారిని,స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం 4వ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించారు.పట్టణ పరిధిలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు,వ్యభిచార కేంద్రాలు,మత్తు పదార్థాల అక్రమ రవాణా,జూదం వంటి అసాంఘిక చర్యలపై నిరంతరం కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,సమాజ శాంతి భద్రతలకు సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అధిక లాభాలనిచ్చే 'సన్నాలు' సాగు చేయాలి



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సిరికొండ మండలం కొండూరుకు చెందిన రైతు లింబరెడ్డి వ్యవసాయ అధికారి సూచనతో ప్రభుత్వం ప్రకటించిన 8 రకాల సన్న బియ్యం విత్తనాల్లో ఒకటైన బీపీటీ 5204 రకాన్ని సాగు చేశారు. ఆదివారం తన పొలంలో విత్తనాలు చల్లిన ఆయన మాట్లాడుతూ.. రైతులంతా సన్నరకం వరి సాగు చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. ఈ పంటను ప్రభుత్వం త్వరగా కొనుగోలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేత



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి గ్రామనికి చెందిన పోతుగంటి చంద్రయ్య అనరోగ్యం తో నిన్న మారనించారు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ నాయకుల తో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చేర్మెన్ ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, ఉప సర్పంచ్ కోటీశ్వర్, వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్ పోతుగంటి కుమార్ ,నాయకులు,శ్రీశైలం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని/రామగిరి, మే-24, నేటి శుభోదయ:మంథని నియోజకవర్గం లోని రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెపెల్లి రవి తండ్రి రాజయ్య ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం చందన పూర్ గ్రామంలో ఇజ్జగిరి రాయలింగు, యేరవెల్లి సూర్య కాంత లు ఇటీవల మరణించగ మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

## వడదెబ్బతో వ్యక్తి మృతి .



ఏన్కూర్, నేటి శుభోదయ:: వడదెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏన్కూర్ మండల పరిధిలోని తూతక లింగన్నపేట గ్రామంలో ఆదివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .....గ్రామానికి చెందిన ఈద అప్పారావు (83) అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత వారం రోజులుగా వస్తున్న ఎండలకు తనకున్న రేకుల షెడ్డు కింద నివాసం ఉండడంతో ఎండ, వడగాలికి తట్టుకోలేక తన ఇంట్లోనే 5 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు.

## చిన్నారులతో డిప్యూటీ సీఎం ఉత్సాహంగా, ఉల్లాసంగా



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర మార్కెట్ యార్డ్ పరిశీలనకు వెళ్లిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అక్కడే క్రికెట్ ఆడుతున్న చిన్నారులతో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. క్రికెట్ ఆడుతున్న చిన్నారులను దగ్గరకు తీసుకుని బ్యాటింగ్ ఎలా చేస్తున్నారు, బౌలింగ్ ఎవరెవరు చేస్తున్నారు, మీలో ఆల్ రౌండర్లు ఎంతమంది ఉన్నారు. వారిని ప్రశ్నించారు. చిన్నారులు కూడా ఉప ముఖ్యమంత్రి దగ్గర వినయంతో కూడిన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న వాళ్ళతో పేరుపేరునా పలకరించి కుశల ప్రశ్నలు వేసిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.

# ఆర్మూర్ చివార్లలో పేకాట స్థావరం గుట్టురట్టు

### చీతా ఫోర్స్ మెరుపు దాడి : పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:ఆదివారం ఆర్మూర్ చేపూర్ గ్రామంలో జూదం,పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య కఠిన ఆదేశాలు జారీ చేశారు.ఈ ఆదేశాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిఘా తీవ్రం చేసిన పోలీసులు,తాజాగా ఆర్మూర్ పరిధిలో ఒక పెద్ద పేకాట స్థావరాన్ని బట్టబయలు చేశారు.

### దాడి జరిగిన తీరు

పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు,సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ప్రత్యక్ష పర్యవేక్షణలో చీతా ఫోర్స్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చేపూర్ శివార్లలో గల సాయన్న ఫామ్ హౌస్ లో పెద్ద ఎత్తున పేకాట సాగుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది.?ఈ సమాచారంతో చీతా టీం సభ్యులు అత్యంత వ్యూహాత్మకంగా,అకస్మాత్తుగా సాయన్న ఫామ్ హౌస్‌ను చుట్టుముట్టారు.పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించిన జూదరులను సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు.

### పట్టుబడిన నిందితులు,రికవరీ వివరాలు

ఈ మెరుపు దాడిలో పోలీసులు ముగ్గురు పేకాట రాయుళ్లను సంఘటనా స్థలంలోనే అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రెండు క్రెటా కార్లు,మూడు సెల్ ఫోన్లు,రూ.18,300 సొత్తును స్వాధీనం చేసుకున్నారు.తదుపరి విచారణ,చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి అప్పగించారు.ఆర్మూర్ పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పోలీస్ వారి హెచ్చరిక:

జిల్లా వ్యాప్తంగా ఫామ్ హౌస్‌లు,తోటలు,రహస్య ప్రదేశాలలో ఎలాంటి జూదం,పేకాట క్లబ్బులు నిర్వహించినా,చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు (పీడీ యాక్ట్ వరకు)ఉంటాయని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు హెచ్చరించారు.

# జిల్లా ఆర్యవైశ్య సర్వ సభ్య సమావేశం,విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 24 నేటి శుభోదయ:నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరం లో శ్రీ లక్ష్మి కల్యాణ మండపంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం,విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్




బిగాల మాట్లాడుతూ....జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ముఖ్యంగా జిల్లా అధ్యక్షులు పోల విఠల్ రావు గుప్తా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు



పురస్కారాలు అందజేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.విద్య అనేది ప్రతి మనిషి జీవితంలో అత్యంత ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు.తాను కూడా మాక్లూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని సివిల్ ఇంజనీర్‌గా ఎదిగి,అనంతరం వివిధ వ్యాపారాలు నిర్వహిస్తూ రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా పదేళ్లు సేవ చేసే అవకాశం దక్కిందన్నారు.గత 25 సంవత్సరాలుగా తమ కుటుంబం మాక్లూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు.వైశ్య సమాజానికి సేవా దృక్పథం సహజసిద్ధమని,అదే భావంతో తమ కుటుంబ సభ్యులు చదువుకున్న పాఠశాల శిథిలావస్థలో ఉండటాన్ని చూసి బాధపడ్డానన్నారు.తమ తాత బిగాల గంగారం పేరుపై ప్రైమరీ స్కూల్,తండ్రి బిగాల కృష్ణమూర్తి పేరుపై హై స్కూల్ నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు.డబ్బును ఎవరైనా దోచుకోవచ్చుని,కానీ విద్యను మాత్రం ఎవరూ దోచుకోలేరని పేర్కొన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,విద్య ద్వారానే వ్యక్తి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలడని మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,ఆగీర్ వెంకటేష్,రేణుకుంట గణేష్,ఇరుకుల రామకృష్ణ,చింతల రవికుమార్,మోటూరి మురళి,పోల సుధాకర్,మంకాళి విజయ్,బచ్చు రామ్,బచ్చు అంజయ్య,చిదుర ప్రదీప్,నీల భాస్కర్,కందకుర్తి రామకృష్ణ,తాటి వీరేశం,చిదుర మాణిక్యం,గజవాడ హనుమంత్ రావు,కసుబ సంపత్,కాలభైరవ శ్రీనివాస్,గర్పల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు

**- కాళేశ్వరం సీబీఐ విచారణ ఓ ప్రహసనం- ధాన్యం, మొక్కజొన్న రైతులపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్- రూ.10 లక్షల కోట్ల కేంద్ర నిధులపై కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు- నాడు ఉగ్రవాదానికి కాంగ్రెస్ బుజ్జగింపులు- నేడు 'ఆపరేషన్ సింధూర్'తో మోదీ ఉక్కుపాదం- ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరేయండి- కేంద్ర బలంతో జిల్లాను నంబర్ వన్ చేస్తాం- ఖమ్మంలో మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నరపురాజు రామచంద్ర రావు**


ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గత పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెలంగాణ సమాజాన్ని వంతులవారీగా కొల్లగొడుతున్న దొంగల ముఠాలుగా మారాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరపురాజు రామచంద్రరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం నగరంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని సుదీర్ఘంగా ప్రసంగించారు. గత పదేళ్ల పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నిలువునా దోచుకుంటే, ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆ లోటును భర్తీ చేస్తూ ప్రజా ధనాన్ని ఇష్టారాజ్యంగా కొల్లగొడుతోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన అతిపెద్ద అవినీతి కుంభకోణం కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న సీబీఐ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. పూర్తి స్థాయిలో, అన్ని విభాగాలపై సమగ్ర విచారణకు ఆదేశించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేవలం కొన్ని చిన్నపాటి సాంకేతిక విషయాలను మాత్రమే సీబీఐకి అప్పగించి అసలు దోషులను, బీఆర్ఎస్ పెద్దలను రక్షించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఉన్న చీకటి ఒప్పందాలకు ఈ కాళేశ్వరం సీబీఐ విచారణ తూతూమంత్రంగా సాగడమే అతిపెద్ద నిదర్శనమని రామచంద్రరావు కుండబద్దలు కొట్టారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకులకు త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని వ్యవసాయ రంగం, రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సంక్షోభంపై రామచంద్రరావు అత్యంత ఆవేదన వ్యక్తం చేస్తూ, పాలకుల నిర్లక్ష్య వైఖరిని కడిగిపారేశారు. ముఖ్యంగా జిల్లాలో ధాన్యం (వరి), మొక్కజొన్న పండించిన అన్నదాతల పరిస్థితి అత్యంత దయనీయంగా, కన్నీరు పెట్టించే విధంగా తయారైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవకపోవడం, తెరిచిన చోట కనీస వసతులు కల్పించకపోవడం వల్ల రైతులు రోడ్లపైనే, ఐకేపీ కేంద్రాల వద్ద రాత్రి పగలు అనక వారాల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోందని మండిపడ్డారు. తేమ శాతం పేరుతో, తాలు పేరుతో క్వింటాళ్లకు కిలోల కొద్దీ అక్రమ తరుగు తీస్తూ మిల్లు యజమానులు, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు రైతులను నిలువునా దోచుకుంటున్నా అధికారులు, పాలకులు కంటి నిండా నిద్రపోతున్నారని విమర్శించారు. మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర దక్కడం లేదని, దళారుల చేతుల్లో అన్నదాతలు చిక్కి విలవిలలాడుతున్నా ప్రభుత్వం కనీస జోక్యం చేసుకోవడం లేదని దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడం వల్లే ఆయిల్ పామ్, వరి, పత్తి పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజనూ మద్దతు ధరతో సేకరించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల నిధులు నిరంతరం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని రామచంద్రరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమే అండగా నిలుస్తోందని కచ్చితమైన గణాంకాలతో సహా ఆయన వివరించారు. గడిచిన పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివిధ రూపాల్లో సుమారు రూ.10 లక్షల కోట్ల నిధులను మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఇందులో పన్నుల వాటా కింద రూ.2.3 లక్షల కోట్లు, వివిధ కేంద్ర పథకాల కింద నేరుగా రూ.6.2 లక్షల కోట్లు రాష్ట్రానికి అందించామని లెక్కలతో సహా వివరించారు. ముఖ్యంగా మౌలిక సదుపాయాల రంగంలో భాగ్యనగరం చుట్టూ నిర్మించనున్న ప్రతిష్టాత్మక రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం రూ.26,000 కోట్లు, కొత్త రైల్వే లైన్లు మరియు రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ కోసం ఏకంగా రూ.31,221 కోట్లు కేంద్రం వెచ్చించిందని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం, మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పన అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుంటే, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆ నిధులను తమ సొంత ఖాతాలో వేసుకుంటూ, తమ



అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు వేస్తోందని ఆయన దుయ్యబట్టారు.జాతీయ భద్రత, ఉగ్రవాద నిర్మూలన విషయంలో గత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని రామచంద్రరావు ఈ సందర్భంగా సుదీర్ఘంగా వివరించారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పాకిస్థాన్‌తో చేతులు కలిపి ఉగ్రవాదులను పరోక్షంగా ప్రేరేపించిందని, వారి బుజ్జగింపు ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల దేశ భద్రత తీవ్ర ప్రమాదంలో పడిందని ఆయన విమర్శించారు. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపారని, జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను 'ఆపరేషన్ సింధూర్' వంటి సంచలన సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా సమూలంగా తుడిచిపెట్టేశారని ఆయన గర్వంగా చెప్పారు. మోదీ పాలనలో దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని, అంతర్జాతీయ వేదికపై భారతదేశం విశ్వగురు స్థానానికి ఎదుగుతోందని ఆయన కొనియాడారు. రాజ్యాంగం విషయంలో కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నిజమైన అర్థంలో శిరసావహిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని అత్యున్నతంగా కాపాడుకుంటూ వస్తోంది కేవలం బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు.రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడతాయని రామచంద్రరావు హామీ ఇచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తే, కేంద్రం నుంచి ప్రత్యేకంగా వేల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి, జిల్లా రూపురేఖలు మారుస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రబరి, ఇన్చార్జి మహిపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వర్లు,సారగుల అమరనాథ్, వాకధాని పుల్లారావు, సన్నీ ఉదయ ప్రతాప్,నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్,మందడపు సుబ్బారావు, ఖమ్మం కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, శీలం పాపారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు నల్లగట్టు ప్రవీణ్ కుమార్ పమ్మీ అనిత, రజిని రెడ్డి , వీరవెల్లి రాజేష్, రవి గౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన జంటను ఆశీర్వదించిన ముత్యాల, వీరన్న



కారేపల్లి, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామంలో ఇస్లావత్ పార్వతి లక్ష్మన్ నాయక్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు.ఆదివారం వారి వివాహ వేడుకకు మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, తోపాటు సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు భూక్యా రంగారావు, మాజీ సర్పంచ్ భానోత్ కుమార్, గూగులోత్ భగవాన్ దాస్ ,ఖమ్మం జిల్లా లైవ్ వేదిక ఇన్చార్జి బానోత్ బాలు నాయక్ హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలిక సారయ్య, టిఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, నాయకులు బొబ్బిలి బుజ్జి యాదవ్, స్థానిక వైద్యులు గూగులోత్ బాబూలాల్ , కృష్ణ నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్ నాయక్ ,జగన్, శోభన్ బాబు,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మహోన్నత నేత గిరిప్రసాద్

ఖమ్మం, నేటి శుభోదయ :::తుదిశ్వాస వరకు ప్రజల పక్షాన నిలబడి చారిత్రిక పోరాటాలకు నేతృత్వం వహించిన సిపిఐ అగ్రనేత గిరిప్రసాద్ మచ్చలేని మహోన్నత నాయకుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి సామాజిక పరిస్థితులను అధ్యయనం చేసి సాయుధుడై ముందుకు సాగిన గిరిప్రసాద్ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను ముందే అంచనా వేసిన కమ్యూనిస్టు తత్వవేత్త అని ఆయన తెలిపారు. నల్లమల గిరి ప్రసాద్ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగిన సభలో బాగం హేమంతరావు ప్రసంగించారు. వర్ధంతి సభకు ముందు పాత బస్టాండ్ సమీపంలోని గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిప్రసాద్ విగ్రహం వద్ద సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆవిష్కరించారు. వర్ధంతి సభలో హేమంతరావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన గిరిప్రసాద్ మహోన్నత తెలంగాణ సాయుధ పోరాటంలో సాయుధ దళ నేతగా పని చేశారన్నారు. వేలాది ఎకరాల భూమిని పంపిణీ చేస్తూ వందల గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర గిరిప్రసాద్ ది అన్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో




తుపాకీ గుండు మచ్చ తప్ప మరోక మచ్చ లేదని హేమంతరావు స్పష్టం చేశారు. శాసనసభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా, ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన గిరిప్రసాద్ భారతదేశ రాజకీయ చిత్ర పటంపై తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకు న్నారన్నారు. సామాజిక సమస్యల పట్ల అవగాహన, గొప్ప పోరాట కార్యాచరణ కలిగిన గిరిప్రసాద్ నేటి తరాలకు మార్గదర్శి అన్నారు. భారతదేశం సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్న నేటి పరిస్థితుల్లో గిరిప్రసాద్ ఆశయ సాధన కోసం పోరాడటమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. ఈ దేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని యువత మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటుకు సమాయత్తం అవుతున్నారన్నారు. ఈ దేశాన్ని నిరుద్యోగం, అవినీతి పట్టి పీడిస్తున్నాయని అదే సమయంలో ఉపాధి, ఉద్యోగ కల్పన రంగాలు పూర్తిగా ఉనికిని కోల్పోతున్నాయన్నారు. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ప్రకటనలు చేస్తున్న కార్యనిర్వహక వర్గం ప్రజల ముందు దోషిగా నిలబడే ప్రమాదం ఉందని ఒక న్యాయమూర్తి వ్యాఖ్యలు దేశంలో ఒక గొప్ప కదలికకు కారణమయ్యాయని ఈ సందర్భంగా హేమంతరావు గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరించడమేదివంగత నేతలకు సరైన నివాళి అన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మిడికంటి వెంకటరెడ్డి, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ, జిల్లా నాయకులు గాదె లక్ష్మి నారాయణ, ఏసు, మోహన్రావు, కృష్ణమూర్తి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అస్తిత్వం, ఉనికి, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ఐక్యతతోనే సాధ్యం




చింతూరు, నేటి శుభోదయ ::: ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆదివాసి రేలా ఉత్సవాల సభలో పలువురు ఆదివాసి సంఘ నాయకులు, మేధావులు చింతూరు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రంపచోడవరంలో జరిగే ఆదివాసీ రేలా ఉత్సవాలు మొదటి రోజు అత్యంత ఉల్లాసభరితంగా జరిగాయని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్ లు తెలిపారు. మొదటిగా వేలాది మంది ఆదివాసీలు,వందల మంది కళాకారులతో కళారూపాలు ప్రదర్శిస్తూ ఆదివాసి సంఘ నాయకులు పిఎంఆర్సి నుంచి ర్యాలీ ని ప్రారంభించి ఐటిడిఏ, అంబేద్కర్ సెంటర్, ఫారెస్ట్ కార్యాలయం మీదుగా సాగి సభ ప్రాంగణమైన జూనియర్ కాలేజ్ క్రీడా మైదానంకు చేరుకోవడం జరిగింది. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడే విధంగా ఆదివాసీ డాన్సులతో ప్రారంభమైన సభ కు ఎ వో లక్ష్మణ్ రావు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ లు అధ్యక్షత వహించగా ఈ సభలో పాల్గొన్న ఎస్టి కమిషన్



సభ్యులు గొర్లె. సునీత , ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు పి అప్పలనరస,రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు, ఆదివాసీ సంఘాల నాయకులు పండ. సిద్ధార్థ్,బోండ్.వరప్రసాద్ లతో పాటుగా ఆదివాసీ సంఘాల నాయకులు,మేధావులు మాట్లాడుతూ ఆదివాసీల జీవన మనగుడిపై చట్టాలపై సంస్కృతి సాంప్రదాయాలపై ప్రస్తుతం దాడి జరుగుతుందని, భవిష్యత్ తరాలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించడం కోసం, హక్కులు చట్టాలను కాపాడుకోవడం కోసం ఆదివాసీలంతా ఒక్కతాటిపై ఉండి ఐక్యత భావాన్ని చాటాలని అన్నారు.అందరినీ ఒక వేదిక మీదకు తీసుకువచ్చే ఈ ఆదివాసి రేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నందుకు ఆదివాసి గిరిజన సంఘాన్ని అభినందిస్తున్నట్టు అనేకమంది మేధావులు సభలో మాట్లాడారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు ఆదివాసి పెద్దలు వివిధ ఆదివాసి సంఘాల నాయకులు మేధావులు పాల్గొన్నారని తెలిపారు.



## ఖాదర్ బాబాకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

**– జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతల స్వీకారం**

**– పఠనాసక్తి పెంపొందించేలా లైబ్రరీలను తీర్చిదిద్దాలని సూచన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ఎండీ ఖాదర్ బాబాను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ 2843) ఖమ్మం జిల్లా కమిటీ సన్మానించింది. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చైర్మన్ చాంబర్ లో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు నలుబోల మధులత, అర్షద్, యూనియన్ నాయకులు కొరకొప్పుల రాంబాబు, తదితరులు చైర్మన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ జ్ఞాపిక, డైరీని అందజేసి శాలువ కప్పి సన్మానించారు. పఠనాసక్తిని పెంపొందించేలా జిల్లాలోని గ్రంథాలయాలను తీర్చిదిద్దాలని సూచించారు. పత్రికలన్నీ గ్రంథాలయాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రంథాలయాల్లో వసతులు మెరుగుపర్చాలని, డిజిటల్ లైబ్రరీలుగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.

## ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు కీలక సూచన

**– ఆధార్ అథెంటికేషన్ తప్పనిసరి : వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆసరా పెన్షన్‌ల ఆధార్ అథెంటికేషన్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 40 వ డివిజన్ లో ఆదివారం వార్డ్ ఆఫీసర్ అనూష ఆధ్వర్యంలో ప్రత్యేక వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్ అనూష పెన్షన్ లబ్ధిదారులకు ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వేలో ప్రతి పెన్షన్ దారుడు తప్పనిసరిగా ఆధార్ అథెంటికేషన్ చేయించుకోవాలని సూచించారు. వెరిఫికేషన్ చేయించుకోని వారి పెన్షన్ నిలిచిపోయే అవకాశం కూడా ఉందని తెలిపారు. పెన్షన్ పొందుతున్న వారిలో జీవించి ఉన్నవారు, మరణించినవారి వివరాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు అనిసిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ వెరిఫికేషన్‌లో పాల్గొనాలని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా కోరారు. అలాగే ఈరోజు అందుబాటులో లేని వారు రేపు లేదా ఎల్లుండి వరకు 40వ డివిజన్ వార్డు ఆఫీసర్ అనూష ను సంప్రదించి ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పగళ్ల గోపి, పాషా, ఖుషిదు, ధనాలకోట రవికుమార్ , కూరపాటి శ్రీనివాస్, కూరపాటి సతీష్, యాకూబ్ పాషా, హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు.



# జూనియర్ న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

## ఎంఎల్ఏ కూనంనేనిని కలిసి విన్నవించిన న్యాయవాదులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జూనియర్ న్యాయ వాదులకు కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ బాధ్యులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) బాధ్యులు కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుకు విన్నవించారు. ఆదివారం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ అధ్యక్షులు దిలీప్ చౌదరి తాళ్లూరి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా కోశాధికారి కొలికొండ శరత్బాబు తదితరులు ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు -36వేల మంది న్యాయవాదులు ఉన్నప్పటికీ తాజాగా న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు విడుదల చేసిన నోటిఫికేషన్లో కేవలం 20వేల మంది న్యాయవాదులకు మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు ప్రకటించారని తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు బార్ కౌన్సిల్లో నమోదు చేసుకున్న న్యాయవాదుల్లో సుమారు 15వేల మంది 35 సంవత్సరాల లోపు యువ న్యాయ వాదులేనన్నారు. కెరీర్ ప్రారంభ దశలో ఉన్న వీరు అనేక ఆర్థిక వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువ న్యాయవాదులకు కూడా ఇన్సూరెన్స్ వర్తింపజేస్తే వారి కుటుంబాలకు రెండు లక్షల ఇన్సూరెన్స్తో పాటు ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో రూ.10లక్షల ఆర్థిక సాయం అందుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన రూ.100 కోట్లతో మరో రూ.100 కోట్లను న్యాయవాదుల సంక్షేమం కోసం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదన్నారు. న్యాయవాదుల సంక్షేమ చట్ట బిల్లుపై ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావుతో పాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాత్రమే స్పందించారన్నారు. బిల్లు రూపకల్పన సమయంలో చాప్టర్ 2లో కార్పస్ ఫండ్ పొందుపర్చిన చట్టం రూపుదాల్చే సమయానికి ఆ చాప్టర్ను పూర్తిగా తొలగించారన్నారు. గతంలో న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్లతో పాటు ముఖ్యమంత్రి ప్రకటించిన మరో రూ.100 కోట్లను విడుదల చేసి, దానిపై వచ్చే వడ్డీని కూడా వెంటనే అందుబాటులోకి తీసుకువస్తే మిగిలిన 15,500 మంది న్యాయవాదులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించవచ్చునని ఎంఎల్ఏ కూనంనేనికి విన్నవించారు.

**- ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం : కూనంనేని**

జూనియర్ న్యాయవాదుల ఇన్సూరెన్స్ సమస్యతో పాటు న్యాయవాదుల సంక్షేమం కోసం కేటాయించిన రూ.100 కోట్ల అంశంపై త్వరలో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తానని ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమ చట్టం సందర్భంగా ఈ అంశాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించానని, కార్పస్ ఫండ్ విషయాన్ని మరో సారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) నగర కార్యదర్శి ముమ్మడి సతీష్, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ను తొలగించాలి

**– ప్రజల ఆరోగ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నాడు**

**– పలు రెస్టారెంట్లనుండి నెలవారి మామూళ్లు, లంచాలు తీసుకుంటూ తన ఆరోగ్యం బాగాలేదని చెప్పి విధులు నిర్వహణ– జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి– ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నిర్వాకం వల్ల ఖమ్మం జిల్లా ప్రజల ఆరోగ్యం అస్తవ్యస్తంగా మారి అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా విమర్శించారు. అభివృద్ధి చెందుతున్న ఖమ్మం పట్టణంలో వివిధ వ్యాపార వాణిజ్య సముదాయాలు ఏర్పడుతున్నాయని, ప్రధానంగా ఆహార పదార్థాల రుచులపై ప్రజలు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారని, కానీ ఆహార పదార్థాల విషయంలో అన్ని కల్తీ జరుగుతున్న కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్ర జాప్యం చేస్తూ లంచాలు దండుకుంటున్నారని,, ఆయన విమర్శించారు. ప్రధానంగా రెస్టారెంట్ లలో, హోటళ్లలో, అదేవిధంగా బిర్యానీ పాయింట్లు, ఆహార ప్రియుల సముదాయాలు మండిలలో, న్యూడిల్స్, పాయింట్లలలో, బహిరంగంగా ఆహార ప్రేమికులకు ఇష్టారాజ్యంగా వండించే పలు దుకాణాలలో కల్తీకారం, కల్తీ నూనె, కల్తీ పసుపు, కల్తీ అల్లం, కల్తీ స్పైసీలు, రంగురంగుల ద్రావణాలు, ఇష్టారాజ్యంగా వాడుతూ, ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు గాలికి వదిలేస్తున్నారని, వాటిపై తగు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారని, ప్రధానంగా ఫుడ్ సేఫ్టీ అధికారి తాను అనారోగ్యంగా ఉన్నానని, పలువురికి చెబుతూ జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నాడని ఆయన విమర్శించారు. ఖమ్మం పట్టణ శివారులలో ఇష్టారాజ్యంగా "దాబా"లు ఏర్పాటు చేసుకున్నారని, మందు విక్రయాలు జరుగుతున్నాయని, పలు వివాదాలు, ఘర్షణలు గొడవలు, జరుగుతున్నాయని, వాటిపై ఎక్కడా కూడా చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు. జిల్లాలో అదేవిధంగా ఖమ్మం పట్టణంలో చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి, హోటళ్లను అదేవిధంగా వివిధ అనధికారిక విక్రయాలు చేస్తూ ప్రజా ప్రాణాలతో చలగాటమాడుతున్న దుకాణాలపై చర్యలు తీసుకున్న దాఖలాలు, నోటీసులు ఇచ్చిన సందర్భాలు లేవని ఆయన విమర్శించారు. మాంస ఆహార పదార్థాలను రెండు మూడు రోజులకు పైగా ఫ్రిజ్ లలో నిల్వ ఉంచి వాటిని ఆహార ప్రియులకు మళ్లీ అందిస్తున్న హోటల్ మరియు రెస్టారెంట్ ల పై కూడా చర్యలు తీసుకోవడం లేదు. హోటల్ నుండి రెస్టారెంట్ నుండి అదేవిధంగా వివిధ బాహ్య ప్రదేశాలలో నడుస్తున్న, వివిధ సముదాయాల నుండి తన అసిస్టెంట్ ద్వారా, తన అనుచరుల ద్వారా లంచాలను పొందుతూ ఖమ్మం జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, అనారోగ్యం పేరు చెప్పి, తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా విమర్శించారు. ఇప్పటికే ఖమ్మం పట్టణంలో కల్తీ నూనె, కల్తీ కారం, కల్తీ పసుపు, కల్తీ అల్లం, రంగులను అద్దినటువంటి వివిధ రకాల ఆహారాలను ప్రజలకు అందిస్తూ వారి ఆరోగ్యాలను, భ్రష్టు పట్టిస్తూ వివిధ వ్యాపారాలను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా, లంచాలకు అలవాటు పడి, తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఆధ్వర్యంలో "ధర్నా" నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సార్ మ్యాపింగ్ పరిశీలనలో బీ ఆర్ ఎస్ పార్టీ బిఎల్ఏలు



వరంగల్ ప్రతినిధి :మే 24 (నేటి శుభోదయ)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ లో కాశీబుగ్గ ప్రాంతంలోఎన్నికల ఓటరు వివరాల పరిశీలన మరియు మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన సార్ మ్యాపింగ్ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, బి ఎల్ ఏ లు మరియు నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు. ఈ నేపథ్యంలో డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ పరిధిలోని 79,80, 85 86 90 బూత్ ల పరిధిలోని కాలనీలో ప్రజలకు "సార్" మ్యాపింగ్ కార్యక్రమశీలో సవరణలు మరియు చేరికల గురించి బీ ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధులు బిఎల్ఏలు మరియు బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓఎస్) వివరించారు. ఈ సందర్భంగా ఓటర్ల పేర్లు, చిరునామాలు, పోలింగ్ బూత్ మ్యాపింగ్ తదితర వివరాలను పరిశీలించి, ఎలాంటి తప్పులు ఉన్నా వెంటనే సరిచేయాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే దిశగా ప్రతి ఓటరు తన వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని పార్టీ నాయకులు కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి తమ పేరు సరైన పోలింగ్ కేంద్రంలో నమోదైందో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు.

## ఓటర్ మ్యాపింగ్ వేగవంతానికి చేయాలి

**:కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి : మే 24 (నేటి శుభోదయ)వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఓటర్ మ్యాపింగ్ శాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రత్యేక పరిశీలన కార్యక్రమం ఎస్ఐఆర్ లో భాగంగా ఆదివారం వరంగల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ల ఆధ్వర్యంలో పలు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివనగర్, చింతల్ ప్రాంతాలను సందర్శించి ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, తహసిల్దార్లతో సమావేశమై ఓటర్ మ్యాపింగ్ శాతం పెంపు పై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పులు లేకుండా నమోదు కావాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇంటింటి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఓటర్ల నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నికల ప్రాముఖ్యతను వివరించి ప్రతి అర్హుడిని ఓటర్ జాబితాలో చేర్చేలా కృషి చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ తదితర అధికారులు పాల్గొన్నారు

## గోధుమగూడ హిందూ సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



వికారాబాద్ మే 24నేటి శుభోదయ :వికారాబాద్ మండలం గోధుమగూడలో నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ మెడికల్ సెల్ కన్వీనర్, వికారాబాద్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. గోధుమగూడ, జైదుపల్లి, సర్పన్‌పల్లి, ద్యాచారం గ్రామాలకు చెందిన హిందూ కుటుంబాలు ఈ సమ్మేళనంలో భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువతలో జాతీయ భావన, సాంస్కృతిక విలువలు పెంపొందేలా సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువకులు, మహిళలు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమం భక్తి, దేశభక్తి నినాదాల మధ్య ఉత్సాహంగా కొనసాగింది.

## కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు



ఖమ్మం, నేటి శుభోదయ :: ఎస్సెస్సీలో 400 మార్కులకు పైగా సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన విద్యార్థులు కార్పొరేట్ కాలేజీల్లో ప్రవేశానికి జూన్ 5 వ తేదీ లోగా ఒుఒు.వశ్రీఖఅస్తుఖు.వజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ 35 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ జ్యోతి సూచించారు. ప్రభుత్వ, ఎయిడెడ్, అనుబంధ విద్యా లయాల్లో చదివిన వారే అర్హులని తెలిపారు.

## చింతకాని మండలంలో అభివృద్ధి పనుల జాతర

**కోట్లాది రూపాయల నిధులతో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



చింతకాని, నేటి శుభోదయ ::: నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దూసుకుపోతున్నారు. ఆదివారం చింతకాని మండలంలో పర్యటించి, పలు గ్రామాల్లో సుమారు 17 కోట్ల రూపాయలకు పైగా అంచనా వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రవాణా సౌకర్యాల మెరుగుదలకు పెద్దపీట వేయడంతో పాటుగా ?పలు కాలనీల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని అన్నారు. ప్రధాన అభివృద్ధి పనుల వివరాలు:కోమట్లగూడెం - రెడ్డిగూడెం రోడ్డు:కోమట్లగూడెం గ్రామం నుంచి రెడ్డిగూడెం (కొండవనమాల) వరకు రూ. 7 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, కోమట్లగూడెం ఎస్సీ కాలనీలో 82 లక్షలతో నిర్మించే అంతర్గత సిసి రహదారులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతసాగర్ - రామకృష్ణాపురం రోడ్డు:అనంతసాగర్ నుంచి రామకృష్ణాపురం - లచ్చగూడెం జడ్పీ రోడ్డు వరకు రూ. 2.80 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అనంతసాగర్ ఎస్సీ కాలనీలో రూ. 16.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. మత్కేపల్లి - తిరుమలాపురం రెన్యువల్ రోడ్డు:మత్కేపల్లి నుంచి తిరుమలపురం వరకు రూ. 6.98 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రెన్యువల్ బీటీ రోడ్డు పనులకు, మత్కేపల్లి ఎస్సీ కాలనీలో 36 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, చింతకాని తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.